www.vishalabharati.com
epaper.vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్,
13 జూన్ 2023
సంపుటి: 1, సంచిక: 233

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## టెలిగ్రామ్‌లో కొవిన్ పోర్టల్ డేటా లీక్..

### పేరు ఎంటర్ చేస్తే దర్శనమిస్తున్న పౌరుల వివరాలు

### లీకైన డేటాలో ప్రముఖులు, రాజకీయ నేతల పేర్లు

### మంత్రి కేటీఆర్ వివరాలు సైతం లీక్




**విశాలభారతి స్టేట్ బ్యూరో :** డేటా లీక్‌కు సంబంధించి షాకింగ్ ఘటన వెలుగుచూసింది. ప్రముఖ మెసేజింగ్ ప్లాట్‌ఫాం టెలిగ్రామ్‌లో భారతీయుల ఆధార్ కార్డు, పాన్ కార్డు వివరాలు లీకయ్యాయి. కొవిడ్ వ్యాక్సినేషన్ కోసం కొవిన్ పేరిట ప్రత్యేక పోర్టల్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. కోవిన్ పోర్టల్ ద్వారా కోవిడ్19 వ్యాక్సిన్ పొందిన కోట్లాది మంది భారతీయుల ప్రైవేట్ వివరాలను టెలిగ్రామ్ బాట్ షేర్ చేస్తోంది. ఎవరైనా సరే ఈ డేటాను యాక్సెస్ చేసే విధంగా అందుబాటులోకి రావడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. కోవిన్ పోర్టల్‌లో వ్యక్తుల పేర్లు, ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్‌తో పాటు ఏయే తేదీల్లో ఎక్కడ వ్యాక్సిన్ వేసుకున్నారు? వంటి సమాచారం ఉంటుంది. ఈ క్రమంలో టెలిగ్రామ్‌లోని ఓ బాట్‌లో వ్యక్తుల ఫోన్ నంబర్ ఎంటర్ చేస్తే వారి పూర్తి సమాచారం కనిపిస్తుంది. ఆధార్ వివరాలు ఎంటర్ చేసినా వ్యక్తుల వివరాలు వెలుగుచూస్తున్నాయి. విదేశాలకు వెళ్లేందుకు కొందరు కొవిన్ పోర్టల్‌లో పాస్‌పోర్ట్ వివరాలు కూడా అందించారు. అలాంటి వారి డేటా సైతం డేటా లీకేజీలో బయటకొచ్చినట్లు తెలుస్తోంది. వ్యక్తుల డేటా ఇలా బయటకు వచ్చిందన్న సమాచారం అనంతరం చాట్‌బాట్ నిలిచిపోయిందని తెలిసింది. అయితే, సాధారణంగా కొవిన్ పోర్టల్‌లో లాగిన్ అయినప్పుడు.. మొబైల్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసినప్పుడు మాత్రమే ఈ సమాచారం కనిపిస్తుంది. అలాంటిది ఎలాంటి ఓటీపీలతో సంబంధం లేకుండా ఈ డేటా బయటకి రావడం ఆందోళన కలిగిస్తోంది. లీకైన డేటాలో పలువురు రాజకీయ నాయకుల పేర్లు, వారి వ్యక్తిగత వివరాలూ ఉన్నాయి. మంత్రి కేటీఆర్, డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధి, బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు కే అన్నామలైలతో పాటు కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్, కేసీ వేణుగోపాల్, పి చిదంబరం, బ్రఖా దత్ వంటి జర్నలిస్టుల వివరాలు సైతం బయటకొచ్చాయి. ఈ డేటా లీకేజీపై తృణమూల్ అధికార ప్రతినిధి సాకేత్ గోఖలే స్పందించారు. ఇది తీవ్రమైన అంశమని పేర్కొంటూ మోడీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. సంబంధిత స్క్రీన్‌షాట్లను ట్విటర్‌లో పోస్ట్ చేశారు.



## బడి గంట మోగింది..

### రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు ప్రారంభం

### దుమ్ము పట్టిన బెంచీలు..స్టూడెంట్స్‌తో దులిపిస్తున్న టీచర్లు

### ప్రైవేటు స్కూళ్లలో కొనసాగుతున్న ఫీజు దోపిడి

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కేజీబీవీ పాఠశాలలన్నీ నేడు తిరిగి తెరుచుకున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 వేల బడుల్లో దాదాపు 58 లక్షల మంది విద్యార్థులు బడి బాటపట్టారు. అయితే, స్కూళ్లు ప్రారంభమైనప్పటికీ...పలు గురుకుల పాఠశాలల్లో ఎటుచూసినా సమస్యలే కనిపిస్తున్నాయి. స్టూడెంట్స్ సంఖ్యకు సరిపడా బాత్రూంలు లేక, మూడు రోజులకోసారి స్నానాలు చేస్తున్నామంటూ గతంలోను విద్యార్థులు ఆరోపించిన సంగతి తెలిసిందే. తాజాగా స్కూళ్లు ప్రారంభమైన తరగతుల్లో బెంచీలు కరువయ్యాయి. బెంచీలపై పట్టిన మిగతా 2లో



## సాక్సులకు, చెప్పులకు తేడా తెలియని ఫాల్తుగాళ్లు

### ప్రకాశ్ జవదేకర్ దైవభక్తి ఉన్న నాయకుడు

### చెప్పులేసుకుని ఆలయంలోకి వెళ్లేంత మూర్ఖుడు కాదు

### సోషల్ మీడియాలో ప్రచారంపై బండి సంజయ్ సీరియస్

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పులేసుకుని వేములవాడ రాజన్న ఆలయంలోకి వెళ్లారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ మద్దతుదారులు వీడియోలను, ఫొటోలను వైరల్ చేస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ క్లారిటీ ఇచ్చారు. కేంద్ర మాజీమంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పులేసుకుని వేములవాడ రాజన్న ఆలయంలోకి వెళ్లారంటూ మిగతా 2లో

## టీఎస్ ఎడ్‌సెట్ ఫలితాలు రిలీజ్

- 98.18 శాతం ఉత్తీర్ణత
- ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి వెల్లడి

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్ ఫలితాలను సోమవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. వెంకటరమణ, మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి విడుదల చేశారు. ఫలితాలను విద్యార్థులు https://edcet.tsche.ac.in వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని సూచించారు. మే 18న మూడు సెషన్లలో ఎడ్‌సెట్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 49 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించగా 27,495 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 26,994(98.18 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించినట్లు లింబాద్రి ప్రకటించారు. తాండూరుకు చెందిన జి. వినీష మొదటి ర్యాంకు, హైదరాబాద్‌కు చెందిన నీశా కుమారి రెండో ర్యాంకు సాధించినట్లు వెల్లడించారు.

## జీఎస్టీ నిధులు విడుదల

- తెలంగాణకు రూ.2,486 కోట్లు, ఏపీకి రూ.4,787 కోట్లు
- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

విశాల భారతి స్టేట్ బ్యూరో : జూన్ నెలలో వివిధ రాష్ట్రాలకు చెల్లించాల్సిన రెండు విడతల జీఎస్టీ వాయిదాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం విడుదల చేసింది. యథావిధిగా నెలకు రూ. 59,140 కోట్లు చెల్లించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఈసారి జూన్ నెలకు గానూ మూడవ విడత కింద మొత్తం రూ.1,18,280 కోట్లు విడుదల చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. జూన్ నెలలో చెల్లించాల్సిన విడతతో పాటు ఒక విడత అడ్వాన్స్ మొత్తాన్ని సైతం విడుదల చేసినట్లు పేర్కొంది. ఇందులో తెలంగాణకు రూ.2,486 కోట్లు, ఏపీకి రూ.4,787 కోట్లు దక్కాయి. ఈ మొత్తాన్ని మూలధన వ్యయాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతానికి వినియోగించాలని రాష్ట్రాలకు సూచించింది. అలాగే, ప్రధాన ప్రాజెక్టులు/స్కీముల అమలుకు అవసరమైన నిధులు అందించే ఉద్దేశంతో ఈ నిధులు విడుదల చేసినట్లు తెలిపింది. కాగా, కేంద్రం వసూలు చేసే పన్నుల్లో 41 శాతం వాటాను రాష్ట్రాలకు అందిస్తోంది. ఈ మొత్తాన్ని ఒక సంవత్సరంలో 14 విడతల్లో విడుదల చేస్తోంది.

## అదంతా తప్పుడు ప్రచారం

- దరఖాస్తు చేసుకోకపోయినా గ్రూప్-1 హాల్ టికెట్ అబద్ధం
- ప్రచారంపై టీఎస్‌పీఎస్‌సీ క్లారిటీ

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** పేపర్ లీకేజీలతో సతమతమవుతున్న టీఎస్‌పీఎస్సీకి మరో కొత్త వివాదం చుట్టుముట్టుంది. దరఖాస్తు చేయకుండానే హాల్‌టికెట్ వచ్చిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై టీఎస్‌పీఎస్‌సీ స్పందించింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ వాసి సుచిత్ర చేసిన ఆరోపణలను ఖండించింది. గత అక్టోబర్‌లో జరిగిన గ్రూప్ 1కు సుచిత్ర దరఖాస్తు చేసుకుందని టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. గత అక్టోబర్‌లో సుచిత్ర పరీక్ష రాసినట్లు తెలిపింది. పరీక్షకు సుచిత్ర హాజరైనట్లు రికార్డ్స్ ఉన్నాయని వెల్లడించింది. గత అక్టోబర్‌లో నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షపై ఆరోపణలు రావడంతో ప్రభుత్వం తాజాగా మరోసారి పరీక్షను నిర్వహించింది. పరీక్ష జరిగిన మరుసటి రోజే దరఖాస్తు లేకున్నా హాల్ టికెట్ అంటూ ప్రచారం జరగడంతో అభ్యర్థులలో మరోసారి ఆందోళన వ్యక్తం అయింది. అయితే ఇదంతా ఫేక్ ప్రచారమేనని టీఎస్ పీఎస్సీ క్లారిటీ ఇచ్చింది.

## బిపోర్‌జాయ్ తుఫాను బీభత్సం

- ముంబైలో భారీ వర్షా లు, ఈదురుగాలులు
- పలు విమానాలు రద్దు, మరికొన్ని ఆలస్యం

విశాల భారతి స్టేట్ బ్యూరో : 'బిపోర్‌జాయ్' తుపాను ఎఫెక్ట్‌తో ముంబైలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షా లు కురుస్తున్నాయి. దీంతో ముంబై విమానశ్రయంలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ముంబయి ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు ఆటంకం కలిగింది. గాలుల తీవ్రతతో కొన్ని విమానాలను రద్దు చేయగా.. చాలా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని విమానాలకు ల్యాండ్ చేసే పరిస్థితి లేక మరో ఎయిర్‌పోర్టుకు దారిమళ్లిస్తున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఎయిరిండియా నిన్న అర్ధరాత్రి ట్విటర్‌లో అప్‌డేట్ ఇచ్చింది. 'వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ముంబై ఎయిర్‌పోర్టులోని 09/27 రన్‌వేను తాత్కాలికంగా మూసివేశారు. దీంతో కొన్ని విమానాలు ఆలస్యం/రద్దయ్యాయి. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. ఆలస్యాన్ని తగ్గించేందుకు సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం' అని ఎయిరిండియా తెలిపింది. అటు ఇండిగో కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. తప్పనిసరి పరిస్థితుల్లోనే విమానాలు ఆలస్యమవుతున్నట్లు పేర్కొంది. అయితే, గంటల తరబడి ఎయిర్‌పోర్టులో ఎదురుచూస్తున్న ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు సరైన సౌకర్యాలు కూడా కల్పించడం లేదని సోషల్‌మీడియాలో ట్వీట్లు చేస్తున్నారు. మరోవైపు బిపర్జోయ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో గుజరాత్‌లోని కచ్ లోని కాండ్లాలోని దీన్ దయాళ్ పోర్ట్ అథారిటీ అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను తాత్కాలిక షెల్టర్లకు తరలించడం ప్రారంభించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు.



## ధరణి కావాల్నా? వద్దా?

- దళారి రాజ్యం కావాల్నా... జనమే సమాధానం చెప్పాలి
- కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తమంటున్నరు..
- ప్రాజెక్టులు మొదలుపెట్టి వదిలేసిన కాంగ్రెస్ నేతలు
- పక్క రాష్ట్రాల్లో కరెంటు కష్టాలు.. మన స్టేట్ లో 24 గంటల కరెంట్
- గద్వాల సభలో సీఎం కేసీఆర్



**విశాలభారతి - హైదరాబాద్:** పుట్టినప్పటి నుంచి మరణించే వరకు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని సీఎం కేసీఆర్ అన్నారు. గద్వాల ప్రగతి నివేదన సభలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. గద్వాల జిల్లాలో అనేక మంచి పనులు చేసుకుంటున్నామని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో పిల్లలకు చదువులు చెప్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ జిల్లాలోని ఇద్దరు మంత్రులు తెలంగాణ ఉద్యమకారులేనని చెప్పారు. పాలమూరులో గతంలో 14 రోజులకు ఒకసారి తాగునీరు దొరికేదని, ఇప్పుడు మిషన్ భగీరథతో ఇంటి వద్దకే తాగునీరు అందిస్తున్నామని సీఎం వెల్లడించారు. ఎంత తేడా ఉందో మీరే గమనించండి : 'గతంలో పాలమూరు నుంచి వలస వెళ్లేవారు. ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి పాలమూరుకు తరలివస్తున్నారు. మీకు కరెంటు రాదు.. తెలంగాణ చీకటిమయం అవుతుందని కొందరు మాట్లాడారు. ఇక్కడకు ఆంధ్ర కేవలం 25కి.మీ. దూరమే ఉంది. ఇక్కడికి ఏపీకి ఎంత తేడా ఉందో మీరే గమనించండి. గద్వాల జిల్లాలో ఇప్పటివరకు ఎన్నో మంచి పనులు చేసుకున్నాం. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు, 12 మండలాలు, 4 మున్సిపాలిటీలున్నాయి. నేను ఇక్కడికి తొలిసారి వచ్చాను. అందుకోసం అభివృద్ధి చేసుకొనేందుకు ప్రతి గ్రామానికి రూ.10 లక్షల గ్రాంటు, మండల కేంద్రాలకు రూ.15 లక్షలు గ్రాంటు, గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.50 కోట్ల గ్రాంటు మంజూరు చేస్తున్నా.

ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తారంట : ఏనాడూ ప్రజల గురించి ఆలోచించని కొందరు వ్యక్తులు ధరణిని తీసేస్తామని.. బంగాళాఖాతంలో కలిపేస్తామని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ధరణి కారణంగా రైతు బంధు నగదు నేరుగా మీ బ్యాంకు ఖాతాలో పడుతున్నాయి. అనుకోకుండా ఒక రైతు మరణిస్తే బీమా సొమ్ము రూ.5లక్షలు పది రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నాయి. పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. మిగతా 2లో

# షర్మిలను కాంగ్రెస్‌లోకి రానివ్వను

## ఏపీ కాంగ్రెస్‌లోకి అయితే ఓకే

**తెలంగాణకు నాయకత్వం వహిస్తానంటే ఊరుకోను**

**ధరణిని రద్దు చేస్తే కేసీఆర్ కు ప్రాబ్లం ఏమిటి?**

**టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**



**విశాలభారతి స్టేట్ బ్యూరో:** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తెచ్చుకున్నదే తెలంగాణ వాళ్ళు పరిపాలించుకోవడానికి అని, అలాంటిది షర్మిల వచ్చి తెలంగాణకి నాయకత్వం వహిస్తా అంటే ఊరుకుంటామా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రానికి చెందిన షర్మిల, ఏపీ కాంగ్రెస్‌కి పని చేస్తే తాను స్వాగతిస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు. షర్మిల ఏపీసీసీ చీఫ్‌గా పని చేస్తే, సహచర పీసీసీ చీఫ్‌గా ఆమెను కలుస్తానని స్పష్టం చేశారు. తాను ఇక్కడ ఉన్నని రోజులు షర్మిల నాయకత్వం తెలంగాణలో ఉండబోదని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. షర్మిల తెలంగాణకి నాయకత్వం వహిస్తాను అంటే అది తెలంగాణ అస్తిత్వాన్ని కించపరచడమే అవుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. కొంతకాలంగా వైఎస్ షర్మిల సారథ్యంలోని వైఎస్ఆర్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తారనే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆమె తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరతారని కూడా ఊహాగానాలు వచ్చాయి. పార్టీ విలీనం తర్వాత టీపీసీసీ చీఫ్‌గా షర్మిలకు బాధ్యతలు ఇస్తారని, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా షర్మిల ఇమేజ్ కాంగ్రెస్‌కు కలిసివస్తుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. అదీకాక వైఎస్ షర్మిల బెంగళూరు వెళ్లి కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్‌ను కలవడం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. డీకే శివకుమార్ ద్వారా వైఎస్ షర్మిల మంతనాలు చేస్తున్నారని కూడా విశ్లేషణలు వచ్చాయి. తాజాగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో ఆ ప్రచారం నిజం కాబోదని తేలిపోయింది.

**బీఆర్ఎస్ నేతలపైనా విమర్శలు**

రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్‌లో భారీ భూస్కామ్ జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ నేతలతో కలిసి తిమ్మాపూర్ భూములను కేటీఆర్ దోచుకుంటున్నారని ఆరోపించారు. భూస్కామ్‌లో బీఆర్ఎస్ నేతలు, పార్టీ ఫిరాయించిన నేతలు ఉన్నారని ఆరోపించారు. భూదాన్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆరోపించారు. భూస్కామ్‌లో బీఆర్ఎస్ నేతలు, పార్టీ ఫిరాయించిన నేతలు ఉన్నారని, భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆరోపించారు. కలెక్టర్లను కేటీఆర్ కీలు బొమ్మలుగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి రద్దు చేసి ప్రజలకు ఇబ్బందుల్లేని పాలసీ తెస్తామంటే కేసీఆర్‌కు ఎందుకంత ఏడుపు? అని ప్రశ్నించారు. ధరణి విషయంలో కేసీఆరే పెద్ద దళారీ అన్నారు. తన గ్రామంలోని భూములు అన్యాక్రాంతం అవుతుంటే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదని ఆయన ప్రశ్నించారు. తిమ్మాపూర్ భూదాన్ భూములపై దర్యాప్తు జరపాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ కు ధరణి బంగారు గుడ్డు పెట్టే బాతులా మారిందని అన్నారు. 30 శాతం కమిషన్ ఇస్తేనే కలెక్టర్లు ధరణి సమస్యలు పరిష్కరిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# ధరణి కావాల్నా? వద్దా?

మొదటి పేజీ తరువాయి

మూడేళ్లు ఎంతో కష్టపడి ధరణిని తీసుకొస్తే.. కాంగ్రెస్ పార్టీ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇది ధరణిని బంగాళాఖాతంలో వేయడమా.. లేదా ప్రజలను బంగాళాఖాతంలో వేయడమా? ప్రజలు ఆలోచించుకోవాలి. మీరు ధరణి కావాలంటున్నారు. కొన్ని పార్టీలు వద్దంటున్నాయి. ధరణి ఉండాలా.. వద్దా..? మీరే చెప్పండి. ధరణి వద్దనే వాళ్లకు మీరే సమాధానం చెప్పాలి. 24 గంటల నిరంతర విద్యుత్, రైతుబంధు, ఇతర సంక్షేమ పథకాలు ఇలాగే అమలు కావాలంటే మళ్లీ భారాసనే గెలిపించాలి.

మన పద్ధతిలో ఎంతో పురోగతి సాధించాం : అంతకుముందు గద్వాల సమీకృత కలెక్టర్ భవన ప్రారంభోత్సవంలో కేసీఆర్ మాట్లాడుతూ దేశంలోని పెద్ద రాష్ట్రాలతో పోటీ పడుతూ ఇవాళ తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. విద్యుత్, తాగు నీరు, ఓడీఎఫ్.. ఇలా అనేక రంగాల్లో తెలంగాణ తన సత్తా చాటి మెరుగైన ఫలితాలను సాధిస్తోంది. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మన పద్ధతిలో ఎంతో పురోగతి సాధించాం. కొత్త ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నాం. రానున్న పదేళ్లు కూడా ఇలాగే కష్టపడితే తెలంగాణకు పోటీ ఎవరూ ఇవ్వలేరు. హరిత క్రాంతి సాధించిన తొలి రాష్ట్రం పంజాబ్. గత 50 ఏళ్లుగా వరి ధాన్యం ఉత్పత్తిలో వారిదే రికార్డు. ఇవాళ పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ అగ్రస్థానంలోకి వెళ్లింది. ఇదే స్ఫూర్తితో మనం ముందుకు వెళ్లాలి. ప్రజల సహకారం ఉంటేనే ఇది సాధ్యమవుతుందని అన్నారు.

# బడి గంట మోగింది..

మొదటి పేజీ తరువాయి

దుమ్మును విద్యార్థులతోనే దులిపిస్తున్నారు టీచర్లు. పాఠశాల ప్రాంగణంలో ఉంటే చెత్తా చెదారాన్ని విద్యార్థులతో క్లీన్ చేపిస్తున్నారు. ఇరుకు గదుల్లో వందల మంది విద్యార్థులకు చదువు చెప్తున్నారు. ఈ సమస్యల నేపథ్యంలో స్కూళుకు వెళ్లాలంటే విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ప్రైవేట్ స్కూళ్లలో ఈ ఏడాది కూడా ఫీజు దోపిడీ కొనసాగుతూనే ఉంది. ప్రత్యేక చట్టం తీసుకొచ్చి ఫీజులను నియంత్రిస్తామని, ప్రభుత్వం పలుమార్లు ప్రకటించినప్పటికీ..ఈ విద్యా సంవత్సరం కూడా అమల్లోకి రాలేదు. ఫలితంగా పలు ప్రైవేట్ పాఠశాలలు 10 నుండి 40 శాతం ఫీజులు పెంచేశాయి. పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే బస్సులు, వ్యాన్లు, ఆటోలపై విద్యార్థుల తల్లిదండ్రులకు కొంత ఆందోళన మొదలైంది. కొన్ని వాహనాల్లో పరిమితికి మించిన సంఖ్యలో విద్యార్థులను తీసుకెళ్తున్నారు. దీంతో, స్కూళ్లు ప్రారంభమైన మొదటిరోజు నుండే తల్లిదండ్రులకు ఆందోళన మొదలైంది. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంనే రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల బస్సుల్లో తనిఖీ చేపడుతున్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలకు అనుగుణంగా లేని బస్సులను సీజ్ చేస్తున్నారు. వనస్థలిపురంలో ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేపట్టిన రవాణా శాఖ అధికారులు.. నిబంధనలు పాటించని 2 బస్సులను సీజ్ చేశారు. మరోవైపు రాజేంద్రనగర్‌లో జరిపిన తనిఖీల్లో..నిబంధనలు పాటించని 6 బస్సుల

# సాక్సులకు, చెప్పులకు తేడా తెలియని ఫాల్తుగాళ్లు

మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. '73 ఏళ్ల ప్రకాశ్ జవదేకర్ దైవ భక్తుడు. చెప్పులేసుకొని ఆలయంలోకి వెళ్లేంత మూర్ఖుడు కాదు. చెప్పులు విడిచి సాక్సులతో ఆలయంలోకి వెళ్లారు. నేను వారితోనే ఉన్నా. సాక్సులకు, చెప్పులకు తేడా తెలియని ఫాల్తుగాళ్లు ఇలా చేస్తున్నారు' అని బండి సంజయ్ అన్నారు. సాక్సులకు, చెప్పులకు తేడా తెలియని ఫాల్తుగాళ్లు చేసే ప్రచారాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములవాడ రాజన్న ఆలయ అయ్యగారిని అడిగితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. సోమవారం కరీంనగర్‌లో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులను పర్యవేక్షించడానికి టవర్ సర్కిల్ వద్దకు వచ్చిన బండి సంజయ్‌ను మీడియా ప్రతినిధులు ఈ అంశం గురించి ప్రశ్నించగా వివరణ ఇచ్చారు. కాగా, ఈ వివాదంపై వేములవాడ రాజన్న ఆలయ పూజారులు సైతం స్పందించారు. ఆ దుష్ప్రచారాన్ని ఖండించారు. దీనికి సంబంధించి ఓ వీడియోను సైతం రిలీజ్ చేశారు



# ఘనంగా తెలంగాణ 2కె రన్.. పెద్ద ఎత్తున పాల్గొన్న యువత

**మేడిపల్లి - విశాల భారతి:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పీర్జాదిగూడలో జరిగిన తెలంగాణ రన్ (2కే రన్) జోరుగా.. హుషారుగా సాగింది. ఏవీ ఇన్ఫోసైడ్ గ్రౌండ్ లో హోరెత్తించే డీజే పాటలకు మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, కలెక్టర్ అమోయ్ కుమార్, కమిషనర్ చౌహాన్, మేయర్ జక్క వెంకట్ రెడ్డి తదితరులు జోష్‌గా జుంబా డ్యాన్సులు చేశారు. యువతీ, యువకుల కేరింతలు, చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ఆద్యంతం వేడుకలా సాగిన ఈ రన్‌లో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. తెలంగాణ సాధించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలోకి వెళ్లిన సందర్భంగా ఈ 2కే రన్ నిర్వహిస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల్లోనే తెలంగాణ అన్ని రంగాల్లోను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. అయితే ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అద్వితీయమైన కార్యక్రమాలను చేపట్టారన్నారు. అంతకు ముందు ఏవీ ఇన్ఫో గ్రౌండ్‌లో మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఫౌండర్ రాఘవతో కలిసి గ్రీన్ ఇండియా చాలంజ్‌లో భాగంగా మొక్కను నాటిన ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ మూలుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్ హఠాన్మరణంపై రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ తెలంగాణ రన్‌ను కుసుమ జగదీశ్ కి అంకితం ఇస్తున్నట్లు ఎంపీ సంతోష్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్థ్యా, డీసీపీ జానకీ, ఏసీపీ నరేష్ రెడ్డి, జవహర్ నగర్ మేయర్ కావ్య, బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ ప్రణీత, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఇతర ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతి, యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.





# పాలకుర్తిలో ఘనంగా టు కే రన్

ఫ్రెండ్లీ పోలీస్ స్టెప్పులకు యువత ఆనందం

పాలకుర్తి విశాలభారతి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వరంగల్ పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ 2K రన్ ను ప్రారంభించారు. వర్ధన్నపేట ఏసిపి ఎస్ శ్రీనివాసరవు,అనంతరం విన్నర్ బెస్ట్ రన్నర్స్ కు బహుమతులు ప్రధానం చేశారు డీజే పాటలకు స్టెప్పు వేసి యువతను అలరించారు. ఏసిపీ శ్రీనివాసరావు పాలకుర్తి సిఐ విశ్వేశ్వర్, ఈ 2k తెలంగాణ రన్ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు యువకులు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ రాంరెడ్డి, దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి ఎస్సైలు శ్రీకాంత్ రమేష్ నాయక్, దేవిడ్ పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యకాంతరావు, జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఎండి మదర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల పుర ప్రముఖులు ప్రజలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థినీ విద్యార్థులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతికి ఉన్న కుమార్తెకు ఖర్మకాండలు..

- 11వ రోజు దినం చేసిన తల్లిదండ్రులు..
- వద్దని చెప్పినా ప్రియుడితో వెళ్లినందుకు..

**విశాల భారతి, హైదరాబాద్:** తల్లిదండ్రులు చెప్పినా వినలేదని, అల్లారుముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులు అవమానంగా భావిస్తూ బతికి ఉన్న కుమార్తెకు కర్మఖండాలు చేశారు. 11వ దినం కూడా నిర్వహించి బంధువులందరినీ పిలిచి భోజనాలు పెట్టించారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా గోహల్‌పూర్ పరిధిలోని అంఖేరా గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బతికున్న తమ కుమార్తె ఫోటోకు దండ వేసి, నర్మదా నది తీరంలో పిండప్రదానం చేస్తున్న తల్లిదండ్రుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జబల్‌పూర్ జిల్లా అంఖేరా గ్రామానికి చెందిన దంపతులు తమ కుమార్తె అనామిక దూబె (25)ను పాతికేళ్లు కష్టపడి అల్లారుముద్దుగా పెంచారు. అయితే, ఆమె అదే గ్రామానికి చెందిన మహ్మద్ అయాజ్ అనే ముస్లిం యువకుడిని ప్రేమించింది. ఈ విషయం అనామిక ఇంట్లో వాళ్లకు తెలియడంతో ఆమెను మందలించారు. అయితే, ఆమె వారికి ఎదురు తిరిగింది. అతడినే పెళ్లి చేసుకుంటానని తెగేసి చెప్పింది. దగ్గరి బంధువులను పిలిపించి వారితో కుమార్తెకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు ఆ దంపతులు. దీంతో ఆమె ఇంట్లో నుంచి వెళ్లిపోయి, ప్రియుడితో కలిసి కోర్టు మెట్లెక్కింది. తామిద్దరం మేజర్లమని.. ఇద్దరి ఇష్టంతో పెళ్లి చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నామని, తమ తల్లిదండ్రులు, బంధువులు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేసింది. దీంతో కోర్టు వారికి పెళ్లి చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో..జూన్ 7న ముస్లిం సంప్రదాయాల ప్రకారం అనామిక తన ప్రియుడిని వివాహం చేసుకుంది. తల్లిదండ్రులు పెట్టిన పేరును వదిలేసి ఉజ్మా ఫాతిమాగా పేరు మార్చుకుంది. ఆ పేరు కింద తన తల్లిదండ్రుల పేర్లను యథావిధిగా ప్రింట్ చేయించింది. దీంతో ఈ పెళ్లి కార్డు వైరల్ అయ్యింది.



# చికెన్ ప్రియులకు షాక్

- కిలో చికెన్ ధర రూ. 320
- వారంలో రూ. 100 పెరిగిన కోడి మాంసం

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** చికెన్ ప్రియులకు షాక్ తగిలింది. రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. రెండు వారాల్లో రూ. 100 పెరగడంతో చికెన్ లవర్స్ ముక్క లేనిదే ముద్ద దిగదంటూ తల్లడిల్లిపోతున్నారు. ప్రస్తుతం లైవ్ కోడి రూ. 195, చర్మంతో రూ. 290, స్కిన్ లెస్ చికెన్ హోల్ సేల్‌లో రూ. 310, రీటెయిల్‌లో రూ. 320 నుంచి 340 వరకు అమ్ముతున్నారు. నాటుకోడి ధర కిలో రూ. 380 నుంచి 400 వరకు ఉంది. ఈ ధరలతో చికెన్ ప్రియులు షాక్‌కు గురవుతున్నారు. విపరీతంగా పెరిగిన ధరలతో చికెన్ అమ్మకాలు కూడా 40 శాతం వరకు పడిపోయినట్టు తెలుస్తోంది. మరోవైపు పెరిగిన ధరలపై చికెన్ వ్యాపారులు స్పందిస్తూ..పెరిగిన ఎండలతో కోళ్లు చనిపోతున్నాయని, కోళ్ల కొరత ఏర్పడటంతో ధరలు పెరిగాయని చెపుతున్నారు. మరో నాలుగు, ఐదు రోజుల వరకు ధరలు తగ్గకపోవచ్చని..వర్షాలు పూర్తిస్థాయిలో పడితే ధరలు సాధారణ స్థాయికి చేరుకుంటాయని తెలిపారు.



# టీడీపీలోకి కమెడియన్ సప్తగిరి

- పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం
- ఇప్పటికే లోకేశ్‌తో చర్చలు

**విశాలభారతి, ఏపీ:** ప్రముఖ సినీ నటుడు సప్తగిరి రాజకీయాల్లోకి వస్తున్నారు. ఆయన టీడీపీలో చేరుతున్నారు. ఈ విషయాన్ని సప్తగిరే తిరుపతిలో వెల్లడించారు. టీడీపీ నుంచి తనకు ఆఫర్ ఉన్న మాట 100 శాతం నిజమన్నారు. ఇప్పటికే లోకేష్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నట్టు వివరించారు. ఎక్కడి నుంచి పోటీ చేస్తానో చెప్పడం ఇప్పుడే కరెక్ట్ కాదని.. ఓ 10, 15 రోజుల్లో అన్ని విషయాలను తప్పకుండా చెబుతానన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఎంపీగా గానీ, ఎమ్మెల్యేగా గానీ పోటీ చేయాలనుకుంటున్నట్టు చెప్పారు. ఎక్కడి నుంచి పోటీ చేయాలన్నది నారా లోకేషే నిర్ణయిస్తారన్నారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూస్తూ పెరిగిన వ్యక్తిని తానని చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చినా సినీ పరిశ్రమలో తరహాలోనే క్రమశిక్షణతో పనిచేస్తానని వివరించారు. తనది చిత్తూరు జిల్లా అని, పుట్టింది ఐరాలలో అని సప్తగిరి వెల్లడించారు.



# ఎన్నికల్లో అధికారం కోసమే ముఖ్యమంత్రి సభలు

- కేసీఆర్ ప్రసంగంలో పస లేదని విమర్శ.
- లక్షల రూపాయలు ఖర్చు చేసి సభకు కూలీల తరలించారు.

**జోగులాంబ-విశాల భారతి :** వచ్చే ఎన్నికల్లో ప్రజలకు అమలుకానీ హామీలు ఇచ్చి,తిరిగి అధికారంలోకి రావడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాల్లో సభలు నిర్వహిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా మంగళవారం వడ్డేపల్లి మండలంలో కోయిల్ దిన్నె,జిల్లేడు దిన్నెలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి,వచ్చే ఎన్నికల్లో గెలుపొందడం కోసం జిల్లా సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు నడిగడ్డ ప్రజల కష్టాలు చూసిన కేసీఆర్ కు కన్నీళ్లు వస్తే, ప్రత్యేక రాష్ట్రం వచ్చాక ఇక్కడి ప్రజలకు కన్నీళ్లు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించిన గద్వాల ప్రగతి నివేదన సభ అత్యంత పేలవంగా జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సభకు జనాలను తరలించడం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్షల రూపాయలు నీళ్లలా ఖర్చు చేసి జనాలను తరలించారన్నారు.తొమ్మిది ఏళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ కు నడిగడ్డ ప్రజల కన్నీళ్లు తుడవాలనే ఆలోచన రాకపోవడం సిగ్గుచేటన్నారు. కేవలం వచ్చే ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి, తిరిగి అధికారంలో వచ్చేందుకే కేసీఆర్ జిల్లాల్లో సభలు పెడుతున్నారని విమర్శించారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద గడిచిన తొమ్మిది ఏళ్లలో అలంపూరు నియోజకవర్గానికి కేవలం ₹ 20 కోట్లే ఎందుకిచ్చారని ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వడంలలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. నడిగడ్డకు ఇంజనీరింగ్, మెడికల్,అగ్రికల్చర్ కాలేజీలు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో ఉన్న శ్రద్ధ తుమ్మిళ్ల,నెట్టెంపాడు,ఆర్డీయస్ పూర్తి చేయడంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలో వలసలు లేవని అన్న కేసీఆర్ కు వేల మంది పేదలు ఇటుక బట్టీల్లో ఆంధ్రకు వలసలు పోతుంటే ముఖ్యమంత్రికి కనుపించడం లేదా అని ప్రశ్నించారు. నడిగడ్డలో గురుకులాలకు పక్కా భవనాలకు నిధులు ఎందుకు కేటాయించలేదని విమర్శించారు. యాత్రలో బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.సి కేశవరావు, జిల్లా ఇంచార్జ్ ఎం.జి.కృష్ణ, మధు గౌడ్, కనకం బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు హీరో...? ఎవరు జీరో..?

- పచ్చకళ్లద్దాలు తొలగించి చూద్దాం...
- చంద్రబాబును మోడీ కాళ్ల మీద పడితే..
- ఈ ఇద్దరూ పడినట్టేనా..?



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి:** చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రి అయిన తరువాత తెలంగాణతో పోటీ పడలేక వెల్లకిలా పడిపోయిన విషయం గుర్తుందా? అందరికీ మరిచిపోలేని జ్ఞాపకం అది. చంద్రబాబు వెల్లకిలా పడ్డప్పుడల్లా అతడిని వెనకేసుకు రావడానికి ఆర్కే పడిన తంటాలు కూడా చాలా మందికి గుర్తుండి ఉంటాయి. ఏపీలో ఎక్కడో ఒక దవాఖానలో శిశువును ఎలుకలు కొరికాయి. ఇదే జగన్ అయితే ఆర్కే ఎన్ని కన్నీళ్లు కార్చేవాడో. కానీ అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నది చంద్రబాబు. అందువల్ల ఆర్కే కథనం మారింది. శిశువును ఎలుకలు కొరికాయనే విషయం ప్రస్తావిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఇలా ఉంది అంటూ వ్యాఖ్యానించాడు. అంటే చంద్రబాబు పాపంలో కేసీఆర్‌ను కలిపేశాడు. ఏం తెలివిరా బాబులూ!! చంద్రబాబు పుష్కరాలలో షూటింగ్ పెట్టుకొని పలువురి ప్రాణాలను బలి తీసుకున్నాడు. దీంతో దీనికి కారణం స్వామీజీ అంటూ పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. బాబు అసమర్థత, అవినీతి కప్పిపుచ్చుకోవడానికి పడే తంటాలు ఇవి. ఒకసారి పెండ తట్ట నెత్తిపై పెట్టుకున్న తరువాత మొహంపై నుంచి ఒళ్లంతా పెండ కారుతూనే ఉంటుంది. చంద్రబాబు ను నెత్తిన పెట్టుకున్న తురువాత ఆర్కేదీ అదే పరిస్థితి. ఇప్పుడు అదే బూజు పట్టిన ఎత్తుగడతో మరో కొత్త పలుకు వినిపించాడు. వాస్తవ పరిస్థితి ఏమిటి? దానికి ఆర్కే కథనం ఏమిటో చూద్దాం. చంద్రబాబును కుక్కలు కూడా దేకడం లేదు. కేంద్రం దగ్గరికి వెళ్లి కడుపులో తలకాయ పెట్టి బావురుమంటున్నాడు. ఢిల్లీ పెద్దలు అయినా సంతృప్తి పడటం లేదు. కడుపులో కాదు, ఇంకా కిందకు తలకాయ పెట్టినా (కాళ్ల మీద పడినా) ఖాతరు చేసే స్థితిలో లేరు. కొన్ని పైకి చెప్పేటివి ఉంటాయి. కొన్ని చెప్పనివి ఉంటాయి. అనేక షరతులు పెడుతున్నారు. చంద్రబాబు పరిస్థితి చాలా దీనంగా ఉన్నది. అడ్డమైన అబద్ధాలును తనకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిందని కథలుగా అల్లి చెప్పే ఆర్కే కు ఢిల్లీలో చంద్రబాబుకు జరుగుతున్న అవమానం కనిపించడం లేదా!! కనిపిస్తున్నది. కానీ అది జనానికి కనిపించకుండా కనికట్టు ఎలా చేయాలనేది ఆరాటం! అందుకే చంద్రబాబుతో పాటు ఇతరులను కూడా కలిపి అంతా గంతే అంటూ ముక్తాయింపు ఇవ్వాలనుకు న్నాడు. "ఈ ముగ్గురు నాయకులు" (కేసీఆర్, జగన్, చంద్రబాబు) కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదిరించలేని స్థితిలో ఉన్నారట, నైతికంగా బలహీనపడటం వల్లనే కేంద్రానికి దాసోహం అనాల్సిన పరిస్థితి ఏర్పడిందట. - ఇదీ ఆర్కే విశ్లేషణ. వాస్తవానికి ఈ దీన స్థితిలో ఉన్నది చంద్రబాబు ఒక్కరే. ఒక్కడ కేసీఆర్, అక్కడ జగన్ భారీ మెజారిటీ పొంది బలంగా నాటుకు పోయి ఉన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో "మేం ఆర్ఎస్ఎస్ మొదలుకొని ఆర్ఎస్‌యూ వరకు అందరి మద్దతు తీసుకుంటాం" అని జయశంకర్ సార్ అన్నారు. కేసీఆర్ కూడా తెలంగాణ కోసం గొంగడి పురుగునైనా ముద్దు పెట్టుకుంటానని చెప్పాడు. ఇదంతా అందరికీ తెలిసిందే. అదే విధంగా అన్ని పార్టీల మద్దతు తీసుకొని తెలంగాణ సాధించిన మాట వాస్తవం. తెలంగాణ ఏర్పడిన తరువాత కేసీఆర్ కేంద్ర రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధ మైన సంబంధాలను జాగ్రత్తగా పాటించారు. రాజకీయ వైరుధ్యాలు వేరు. కానీ సుపరిపాల నపరమైన, రాజ్యాంగ పరమైన వ్యవహారాల లోకి రాజకీయాలను లాగవద్దని అనేక సార్లు చెప్పారు. ఇప్పటికే కేసీఆర్ అభ్యంతరమల్లా మోదీ ఆ రాజ్యాంగబద్ధ సంబంధా లను పాటించడం లేదనే. కేసీఆర్ కానీ, నవీన్ పట్నాయక్ కానీ, జగన్ కానీ తమ రాష్ట్రాలలో బలంగా ఉన్నారు. కేంద్రం దగ్గర చంద్రబాబు లాగా దేబిరించడం లేదు. కానీ చంద్రబాబు చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి బాబుతో పాటు బలంగా ఉన్న ఇతర నాయకులను కలిపేసి తన సహజ సిద్ధమైన వంటకాన్ని వండి వార్చాడు. "నిన్న మొన్నటి వరకు కేంద్రంపై కాలు దువ్విన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హఠాత్తుగా చల్లబడి పోయారు. ఆయన ఇప్పుడు రూటు మార్చి కాంగ్రెస్ పై దాడి చేస్తున్నారు" ఇదీ ఆర్కే కు ఉన్న అభ్యంతరం. ఇందులో చల్లబడిపోయిందేమిటట!! కొంచెం రాజకీయ పరిజ్ఞానం ఉన్నవాడికి ఎవడికైనా తెలిసే విషయమిది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత తెలంగాణలో దృశ్యం మారి పోయింది. బీజేపీ డీలా పడిపోయింది. కాంగ్రెస్ శ్రేణులలో కొంత ఉత్సాహం నెలకొన్నది. బీజేపీలో చేరిన చాలా మంది నాయకులు ఇప్పుడు బయటపడే ఆలోచనలో ఉన్నారు. వారు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. రేవంత్ శల్యసారథ్యం కొనసాగు తున్నప్పటికీ కాంగ్రెస్ పై ఆ పార్టీ కేంద్ర నాయకత్వం దృష్టి పెట్టింది. దీంతో బీఆరెస్ నాయకులు తమ దాడి కాంగ్రెస్ పైకి మళ్లించారు. ఎన్నికలు సమీపించే కొద్దీ ఏ పార్టీ నుంచి బలమైన పోటీ ఎదురయితే ఆ పార్టీని ఎదుర్కోవడంలో ఆశ్చర్యమేమున్నది? చంద్రబాబు బీజేపీ పెద్దల కాళ్ల మీద పడితే ఇక అందరూ పడినట్టే అని చెత్త పలుకులు పలుకడం ఎందుకు?గత ఎన్నికల ముందు ప్రతిపక్షాల ను ఏకం చేయడానికి వివిధ రాష్ట్రాలు పర్యటించిన మాట వాస్తవం. కానీ ఆ ప్రయత్నం ఆశించిన ఫలితాలు రాకపోతే సొంతంగా బీజేపీకి కాలు దువ్విన మాట కూడా నిజమే. సొంత పార్టీ పెట్టుకొని ఒక్కో రాష్ట్రంలో చేరికలు సాగిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి మధ్యప్రదేశ్ వరకు బీఆరెస్ పాకుతూనే ఉన్నది. చంద్రబాబు బీజేపీకి దాసోహం అంటే కేసీఆర్ అన్నట్టు పచ్చకళ్లతో చూడటమే మిటి? ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత ఇరుక్కోవడం వల్లనే కేసీఆర్ యూ టర్న్ తీసుకున్నారనే మరో జోక్ పేల్చాడు ఆర్కే. అయ్యా! లిక్కర్ కుంభకోణం ఏనాటిది? కేసీఆర్ భయపడి యూటర్న్ తీసుకోదలు చుకున్నట్టయితే ఆనాడే తీసుకోవాలి. కేసు మూసేయించు కోవాలి. కానీ ఇంత కాలం తరువాత భయపడతారా? అక్కడ స్కామంటూ ఏమీ జరగలేదని అంటున్నారు. సిసోడియా ఇంటిపై జరిగిన దాడిలో కూడా ఏ ఆధారాలు దొరకలేదు. వేధింపుల కోసమే ఈ బాగోతం నడుపుతు న్నారనేది తెలిసిందే. కేసీఆర్ గట్టిగా మోదీని ఎదిరిస్తుండటం వల్లనే కవితపై కేసు పెట్టి వేధిస్తున్నారనేది తెలిసిందే. కానీ చంద్రబాబు దాసోహం అఅంటే ప్రపంచమంతా అన్నట్టే అనేది పచ్చగ్యాంగ్ విశ్లేషణ!! కొన్ని ప్రతిపక్షాలు బీజేపీపై పోరాడటానికి కాంగ్రెస్‌ను కలుపుకోవాలని ప్రయత్నించి నప్పుడు, కేసీఆర్ మొదట్లోనే వ్యతిరేకించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటి చరిత్ర అందరికీ తెలిసిందే. అందుకే ఈ రెండు జాతీయ పార్టీలకు వ్యతిరేకంగా కూటమి ఏర్పడాలని పిలుపు ఇస్తున్నారు. ఇదంతా దేశమంతా గమనిస్తున్నది. ఇంతకాలం కాంగ్రెస్‌తో సఖ్యంగా ఉండి, ఇప్పుడే విమర్శిస్తున్నట్టు చెప్పడం విశ్లేషనా, చంద్రబాబు తరపు వకాల్తానా? చంద్రబాబు బీజేపీతో పొత్తు కోసం దేబిరించ డాన్ని వీలైనంత గౌరవంగా వర్ణించడం ఆర్కే బాపతు వ్యాఖ్యానం. ఆర్ఎస్ఎస్ ఒత్తిడి వల్ల ఈ సమావేశం జరిగిందట. ఇంకా నయం అమెరికా నుంచి బైడెన్, రష్యా నుంచి పుతిన్, చైనా నుంచి జిన్‌పింగ్ ఒత్తిడి తెచ్చి చంద్రబాబుతో సమావేశం జరిపించాలని రాయలేదు!!

చివరగా వ్యవస్థలు, విలువలు అంటూ ఆర్కే చాలా వాపోయారు. లోకేశ్ రాజకీయాలలోకి దిగినప్పుడు ఆంధ్ర జ్యోతి ప్రచురికంచిన వ్యాసం గుర్తుందా? దేశ రాజకీయాలలో వారసులు రావడం సాధారణం అనిపించేలా ఒక కథనం ప్రచురించారు. అంటే లోకేశ్ రావడం మామూలే అన్నమాట. చంద్రబాబు విలువలు కోల్పోతే వ్యవస్థలన్నీ కుదేలయినట్టు. ఆయనొక్కరే కాదు అంటూ సాధారణీకరించడం. రేవంత్‌రెడ్డితో ఆర్కే ఓపెన్ హార్ట్ తో మాట్లాడటం మరొక్కసారి చూడండి. నోట్ల కట్టలతో దొరికిపోవడం ఈ కాలంలో మామూలే అన్నట్టు తేల్చిపారేశారు.

# బీజేపీ సపోర్ట్ అక్కర్లేదు

- ఒంటరిగానే బరిలో దిగుతా..
- జనం కోసమే నా తపనా
- చంద్రబాబుది పెత్తందారీ మనస్తత్వం
- అందుకే పేదల చదువులకు అడ్డం పడుతున్నాడు
- ఏపీ సీఎం జగన్ ఆరోపణలు



**విశాలభారతి, ఏపీ:** బీజేపీతో సంబంధాలపై ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పల్నాడు జిల్లా క్రోసూరులో జరిగిన విద్యాకానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగించిన జగన్‌మోహన్ రెడ్డి తాను నమ్ముకున్నది ప్రజలను మాత్రమే నన్నారు. పేద విద్యార్థులు మంచిగా చదువుతుంటే చూసి తట్టుకోలేని బుద్ధి చంద్రబాబుది అని సీఎం విమర్శించారు. చంద్రబాబుది పెత్తందారీ మనస్తత్వం కాబట్టే పేదల చదువులకూ అడ్డుపడుతున్నారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు బతుకే మోసం, ఒక పెద్ద అబద్ధమని సీఎం ఫైర్ అయ్యారు. చంద్రబాబు పేదలకు వ్యతిరేకం అన్న విషయాన్నీ ఎవరూ మరిచిపోకూడదన్నారు. 14ఏళ్లు సీఎంగా ఉన్నప్పటికీ చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క పథకం కూడా లేదన్నారు.మూసేయడానికి సిద్ధంగా ఉన్న టీడీపీ దుకాణంలో పక్క రాష్ట్రాల నుంచి మేనిఫెస్టోలు కాపీ కొట్టి, ఇక్కడ మన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కలిపి కొత్త రకం పులిహోర చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడొచ్చి రాయలసీమ డిక్లరేషన్ అంటున్నారని.. 14ఏళ్లు సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు ఏం గాడిదలు కాశారని ప్రశ్నించారు.14ఏళ్లు ఏమీ చేయకపోగా ఇప్పుడు వచ్చి ఇంటికి కేజీ బంగారం ఇస్తాం.. ఇంటికో బెంజ్ కారు ఇస్తా అంటున్నారని విమర్శించారు. చంద్రబాబు బతుకంతా వాగ్దానాలు, వెన్నుపోట్లు మాత్రమేనన్నారు. ఇదే చంద్రబాబు సైకిల్ చక్రం అంటూ ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జరుగుతున్నది సామాజిక న్యాయానికి, సామాజిక అన్యాయానికి మధ్య యుద్ధం అన్నారు. టీడీపీ స్కాంలకు, వైసీపీ స్కీంలకు మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. టీడీపీ డీపీటీ కావాలో.. ఈ ప్రభుత్వ డీబీటీ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు.జగన్‌కు ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, దత్తపుత్రుడు అండగా ఉండకపోవచ్చు, ఒక బీజేపీ అండగా ఉండకపోవచ్చు.. కానీ తాను నమ్ముకున్నది దేవుడి దయను, ప్రజల ఆశీస్సులను మాత్రమేనన్నారు. ఈ కురుక్షేత్ర సంగ్రామంలో తన బలం ప్రజలేనన్నారు.ప్రపంచాన్ని ఏలే స్థితిలో మన విద్యార్థులుండాలన్నారు సీఎం జగన్. విద్యార్థులు టోఫెల్ పరీక్షలకు సిద్ధం చేసే కార్యక్రమం కోసం అమెరికా సంస్థతో ఒప్పందం చేసుకున్నట్టు వివరించారు. స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చామని గుర్తు చేశారు. మన బడి నాడునేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చేశామన్నారు. ఈ ఏడాది మీ జగన్ మామయ్య పుట్టిన రోజున 8వ తరగతి పిల్లలకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు అందజేస్తామని సీఎం చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇంటరాక్టివ్ డిజిటల్ ప్యానల్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. రోజుకోక మెనూతో ఆహారం అందిస్తున్నామన్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా 15వేల రూపాయలు ఇస్తున్నామన్నారు. మూడో తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్ల విధానాన్ని అమలు చేస్తామన్నారు. నాలుగేళ్లలో విద్యార్థుల చదువు కోసం ఏర్పాటు చేసిన పథకాల కోసం రూ. 60వేల 329 కోట్లు ఖర్చు చేశామన్నారు.

జగనన్న విద్యాకానుక ద్వారా మూడు జతల యూనిఫాం, జత బూట్లు, రెండు జతల సాక్స్‌లు, బెల్ట్, నోట్ బుక్స్, వర్క్‌బుక్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, బ్యాగ్‌ను అందజేస్తారు. 43.10 లక్షల మంది ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూల్ విద్యార్థులకు విద్యాకానుక అందుకోనున్నారు. ఇందుకోసం 1042 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు.

## చండిక మాతా అమ్మవారికి వెండి శఠగోపం సమర్పించిన భక్తులు



**పాలకుర్తి - విశాలభారతి** : పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా కొలువై ఉన్న శ్రీ చండిక మాతా అమ్మవారికి భక్తులు మండల కేంద్రానికి చెందిన శ్రీ భవాని మెడికల్ స్టోర్స్ అధినేత అరూరి ఈశ్వర్,నరేష్,బజ్జూరి.వెంకటరమణ,పవన్ లోయలు అమ్మవారికి వెండి శటగోపం ఆలయ అర్చకులు మత్తంగజం.నాగరాజు శర్మ,ఆలయ సిబ్బంది సమక్షంలో సమర్పించారు.



## అరుదైన శస్త్ర చికిత్స

**బాల్కొండ - విశాలభారతి** :బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణానికి చెందిన జమున(30), తీవ్రమైన కడుపు నొప్పితో గత నాలుగు సంవత్సరాల నుండి బాధపడుతుంది .తనకున్న బాధను పట్టణంలోని శ్రీ శివసాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆసుపత్రిలో తెలుపగా దవాఖాన వైద్యులు ఆమెను పరిశీలించి కడుపులో సుమారు 6 కిలోల గడ్డ(కంతి )ఉన్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఆమెను పరిశీలించిన వైద్య బృందం సభ్యులు ఎండి సాయి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్లు ప్రదీప్తి,సూర్యనారాయణ ఎంఎస్ జనరల్ సర్జన్ జమునకు శస్త్ర చికిత్స విజయవంతగా చేశారు.ఈ చికిత్స ద్వారా కడుపులోంచి సుమారు 6 కిలోల కంతిని తొలగించారు.ఈ అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసి ఆపద నుండి కాపాడిన వైద్య బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.అంతకు ముందు నిజామాబాద్,ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని దవాఖానల్లో చూయించుకున్న ఫలితం లేకపోయింది.ఈ ఆపరేషన్ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది షాబుద్దీన్,హరిత, నందిని గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్ పెడితే దోపిడీలు బయటపడతాయని భయం

**విశాల భారతి స్టేట్ బ్యూరో** : ప్రజాదర్బార్ పెడితే దోపిడీలు బయటపడతాయని భయంతో కేటీఆర్ ఉన్నారని వైఎస్సార్ టిపి అధినేత షర్మిల అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజా దర్బార్ పెట్టే దమ్ములేక గత తొమ్మిదేండ్లుగా ముఖ్యమంత్రి ఫామ్ హౌజ్ కే పరిమితం అయ్యారనీ ఆమె విమర్శించారు.మీ చేతకాని పాలనే తెలంగాణకు పెద్దలోపమని ప్రజా దర్బార్ చేయాలంటే ప్రజలకు మంచి చేస్తామన్న నమ్మకం, సమస్యలు తీర్చాలని మంచి మనసు ఉండాలని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని,రాష్ట్రాన్ని ఉద్ధరించునట్లు ఉపన్యాసాలు ఇచ్చినా జనం నమ్మే స్థాయిలో లేరనీ అందుకే కార్లను వెంబడించి కొడుతున్నారని విమర్శించారు.రాష్ట్ర సంపదను పందికొక్కులా మెక్కుతూ,జనం ఏమైపోతే మాకెందని వ్యహరిస్తున్నారనీ చెప్పారు. పింఛన్, రేషన్ కార్డ్, పాస్ బుక్ లో పేరు మార్పు కోసం ముఖ్యమంత్రి వద్దకు రావొద్దా అని ప్రశ్నించారు. కొత్త పింఛన్ల కోసం 15లక్షల మంది ముఖ్యమంత్రి సంతకం కోసం వేచిచూస్తుంటే అది వ్యవస్థలో లోపమా? కేసీఆర్ పనితనంలో లోపమా? అన్నారు. సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తూ,దొరల పాలన సాగిస్తూ,నోరెత్తితే చావకొట్టడమే ఇన్నాళ్లు నడిపిన పాలననీ ,ఎమ్మెల్యేలంతా అవినీతి మేతలోనే. ఆదేశాలు లేక అధికారులకు అర్థం కాని పరిస్థితి ఉందని ఏద్దేవా చేశారు.

# సమాజ హితం అతని అభిమతం



శ్రీశ్రీ అన్నట్లు కొంతమంది కుర్రవాళ్ళు ముందు తరం దూతలు పావన నవజీవన బృందావన నిర్మాతలు వారికి మా ఆహ్వానం అన్న శ్రీశ్రీ కవిత్వం దుర్గాప్రసాద్ ను చూస్తే అక్షరాల సత్యం అనిపిస్తుంది అతి చిన్న వయస్సులోనే మానవత్వాన్ని చాటుతున్న తోకల దుర్గాప్రసాద్ తెలంగాణ, MRPS భద్రాద్రికొత్తగూడెం భద్రాచలం నుంచి భద్రాచలం నియోజకవర్గం కోకన్వీనర్‌గా తోకల దుర్గాప్రసాద్ పనిచేస్తున్నారు.

**ప్రారంభ జీవితం & విద్య:**

అతను 04జనవరి1998న తోకల వెంకటేశ్వర్లు & నాగమణి దంపతులకు జన్మించాడు మరియు తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం పట్టణంలోని AMC కాలనీలో పెరిగాడు. 2014 సంవత్సరంలో, అతను బూర్గంపహాడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి హయ్యర్ సెకండరీ బోర్డ్ పరీక్షను అభ్యసించాడు.వెంటనే, తన పాఠశాల విద్యను సవాలుగా స్వీకరించడం ద్వారా అతను తన చదువును కొనసాగించాడు మరియు భద్రాచలం ITDA రోడ్‌లో ఉన్న క్రాంతి ITI ఇన్‌స్టిట్యూట్ ల నుండి పారిశ్రామిక శిక్షణా సంస్థ (ITI)కి వెళ్ళాడు.

**ప్రారంభ రాజకీయ జీవితం:**

దుర్గాప్రసాద్‌కు చిన్నప్పటి నుంచి స్వయం ఉపాధి, స్వయం ప్రతిపత్తి ఉండాలని కల ఉండేది. షెడ్యూల్డ్ కులంగా ఉంటూ, అణగారిన వర్గాల సమస్యలపై అపారమైన అవగాహన ఉన్న దుర్గా ప్రసాద్ అణగారిన వర్గాల ప్రజలకు సమర్థవంతంగా సేవలందించి, వెనుకబడిన ప్రజల (ఎస్టీ & ఎస్సీ ప్రజలు) అభ్యున్నతి కోసం ఉత్తమమైన కృషిని మరియు జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నారు. అణగారిన వర్గాల సామాజికఆర్థిక అభివృద్ధికి కృషి చేయండి మరియు ST & SC ప్రజలను మరింత బలోపేతం చేయడానికి బలహీన వర్గాల మరింత బలాన్ని పార్టీ వైపు ఆకర్షించడంలో గరిష్టంగా సహకరించండి.

ఆ ముగింపులో, తన ఉన్నత విద్యా జీవితంలో, రాజకీయ నాయకులు చేసిన సేవ ద్వారా అతను చాలా ప్రేరణ పొందాడు. ఇది అతనికి మరింత మంది ప్రజలకు సేవ చేయడానికి మార్గంగా అందించడం వలన అతను అదృష్టవంతుడయ్యాడు. ఏ పరిస్థితిలోనైనా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం, గౌరవప్రదమైన పదవులను స్వీకరించడం ద్వారా తన సేవను మరియు పనిని విస్తరించడం ద్వారా అతను చూపులో ఉన్నాడు

2013లో ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ రిజర్వేషన్ కోటాను వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ ఏర్పడిన లాభాపేక్షలేని సంస్థ అయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్)లో ప్రవేశించడం ద్వారా దుర్గాప్రసాద్ తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు. మరియు భారతదేశంలోని తెలంగాణా రాష్ట్రాలు మాదిగతో సహా అన్ని దళిత కులాలకు రాష్ట్ర కేటాయింపుల సమాన పంపిణీని నిర్ధారించడానికి.

ST & Sc ప్రజల కోసం దుర్గాప్రసాద్ చేస్తున్న కృషిని గుర్తించడం ద్వారా అతని పట్టుదల, అంకితభావం మరియు సేవ కోసం. 2019 వ్యవధిలో, తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం వద్ద MRPS నుండి మండల అధ్యక్షుడిగా అతని స్థానం అనుకూలీకరించబడింది. అప్పటి నుంచి సమస్యలను పరిష్కరిస్తూ ఆయా హోదాలను పర్యవేక్షిస్తున్నారు.

**దుర్గాప్రసాద్ అనుభవం:**

చిన్నవయసులోనే దుర్గాప్రసాద్ వందల ఏళ్ల అనుభవాన్ని సంపాదించుకున్నాడు. ST & SC ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా ఆయన తన అపారమైన సేవలతో వేల మంది ప్రజల హృదయాలను సంపాదించుకున్నారు. అతని డౌన్ టు ఎర్త్ స్వభావం తన ప్రాజెక్టుల ద్వారా సమాజంలో ఒక బ్రాండ్‌గా నిలబడేలా చేసింది మరియు ప్రజల సమస్యలకు పరిష్కారాలను మంజూరు చేయడం ద్వారా ప్రజలకు రోల్ మోడల్‌గా నిలిచింది.

**సీతక్క ఫౌండేషన్:**

నిస్సందేహంగా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం ఉన్నందున, నిస్వార్థంగా సేవ చేయడం ద్వారా సేవ చేయడానికి తన చేతులను మరియు సేవ చేయడానికి హృదయాన్ని ఇచ్చాడు. తన కలలు, లక్ష్యాలను సాకారం చేసుకోవడానికి కష్టపడి ఎట్టకేలకు ఉన్నత స్థాయికి ఎదిగాడు. రాజకీయ సేవలను అందించడమే కాకుండా, తన శక్తికి మించి నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ, క్షణికావేశంలో విద్యార్థిగా ఉంటూ 2020లో దుర్గాప్రసాద్ భద్రాచలంకొత్తగూడెం జిల్లాలో సీతక్క ఫౌండేషన్‌ను స్థాపించారు.

దుర్గాప్రసాద్ సంబంధిత సంస్థ వ్యవస్థాపకుడు & ఆర్గనైజర్. సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన వికలాంగుల జీవితాలను మెరుగుపరచడానికి 2020 నుండి పనిచేస్తున్నారు. సీతక్క ఫౌండేషన్ వికలాంగులకు మరియు వెనుకబడిన వారికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ మరియు స్థిరమైన జీవనోపాధిని అందిస్తుంది. వీరి సేవ కేవలం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకే పరిమితం కాకుండా భారతదేశం అంతటా ఉంది. సంస్థ స్థాపించబడిన వెంటనే, ప్రతి వ్యక్తి తమ విలువైన సమయాన్ని సేవలను అందించడానికి పూర్తిగా వెచ్చిస్తున్నందున సభ్యులు మరియు వాలంటీర్లు మంచి పద్ధతిలో పని చేయడం ద్వారా తమ కార్యకలాపాలను ప్రారంభించారు. ప్రతిసారీ, ప్రజలు కోరుకునే మరియు కోరుకునే ప్రతి అవసరాన్ని నెరవేర్చడం ద్వారా సంస్థ యొక్క అభివృద్ధి పెరిగింది. ప్రస్తుతం, లెక్కించదగిన సభ్యులు లేదా వాలంటీర్లతో, సంస్థ పబ్లిక్ ఆర్గనైజేషన్‌ను వేగంగా పొందుతోంది.

**ప్రధాన లక్ష్యం:**

సంబంధిత సంస్థ వ్యవస్థాపకుడు & ఛైర్మన్‌గా అతను గొప్ప ఉద్దేశ్యం మరియు కమీతో కష్టపడ్డాడుసంస్థ కోసం tment. సంస్థ దాని దృష్టి, లక్ష్యం మరియు లక్ష్యాలను గ్రహించడానికి స్థిరంగా పనిచేస్తుంది. అతని మానవత్వం మరియు కేటాయించిన స్థానం పట్ల విశ్వసనీయమైన పని కోసం, 2021 సంవత్సరంలో, అతను తెలంగాణ రాష్ట్రంలోని కులంట యూత్ వెల్ఫేర్ సొసైటీ నుండి భద్రాద్రికొత్తగూడెం ఇంచార్జిగా హోదాను కేటాయించాడు.

**MRPS కింద అందించే కార్యకలాపాలు:**

దుర్గా ప్రసాద్ నిలబడి సెయింట్ & ఎస్సీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసి వారి జీవితాలను నిలబెట్టడానికి సహాయం చేశారు.

SC & ST ప్రజల కోసం లేవనెత్తిన ప్రతి సమస్యపై పోరాడుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు.

ఎస్సీ, ఎస్టీ భూముల పరిరక్షణ కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని దుర్గాప్రసాద్ అమలు చేశారు. ఎస్టీ & ఎస్సీ కాలనీలు, మండలంలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమం చూస్తూ తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. భద్రాచలం నుంచి రామ మందిరంలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న చూపరులకు, కార్మికులకు వేతనాలు పెంచాలని ఎంఆర్‌పిఎస్ వాలు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ద్రోహం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. భద్రాచలం ఏఎంసి కాలనీలో ప్రసాద్ ఆధ్వర్యంలో 25 మంది వికలాంగ కుటుంబాలకు భోజనం, అలాగే అనేక మంది నిరుపేదలకు, వెనుకబడిన వారికి నిత్యావసర వస్తువులను అందజేశారు. వేసవిలో సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు, ప్రయాణీకులకు శీతల గిద్దంగిని ఏర్పాటు చేసి శీతల గిద్దంగిని ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు.

**డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలకు గుర్తింపుగా:**

అంటరానివారి అభ్యున్నతి కోసం పోరాడిన ఏకైక వ్యక్తి డాక్టర్ అంబేద్కర్. మన దేశంలో కుల వ్యవస్థ, హిందూ మతం ఉన్నంత కాలం ఆయన సిద్ధాంతాలు కొనసాగుతాయి. ప్రతి సంవత్సరం, భద్రాచలం మండలంలో ఉన్న MRPS మండల కమిటీలో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, అత్యవసర అవసరానికి రక్తదానం చేయడం మరియు తలసేమియా (ఇది వంశపారంపర్య రక్త రుగ్మత, ఇది శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటానికి కారణమయ్యే వంశపారంపర్య రక్త రుగ్మత) ప్రజలకు సేవ చేయడానికి రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం. సాధారణం కంటే) మరియు సికిల్ సెల్ అనీమియా (అనువంశికంగా సంక్రమించిన ఎర్ర రక్త కణ రుగ్మత, దీనిలో శరీరమంతా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లడానికి తగినంత ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు లేవు).

మరియు అతను వారికి ఒక నెలపాటు మాత్రలు అందించి వారి జీవితాలను తీసుకున్నాడు. నిస్సహాయంగా పేదరికంలో ఉన్న ప్రజలకు సేవలందించారు. ఈ కార్యక్రమం ఏ భారతీయుడు రక్తం లేకపోవడంతో చనిపోకూడదు అనే ఆలోచనతో ప్రారంభించబడింది మరియు వాస్తవానికి అమలు చేయడం ద్వారా లెక్కించదగిన సభ్యులతో ఒక సమూహాన్ని ప్రారంభించి, భారతదేశం అంతటా అన్ని రక్తదానం చేయడం ప్రారంభించింది సాధారణ సమూహాలు, ప్రతికూల సమూహాలు, అరుదైన సమూహాలు (బాంబే & సబ్ సెన్స్). దాతల సహాయంతో.

**సామాజిక సేవలు:**

అతను సహాయం కోసం తన వద్దకు వచ్చిన వారికి సహాయం చేస్తాడు మరియు వారికి అవసరమైన వాటిని అందిస్తాడు.అతను అనాథలు, వికలాంగులు, సీనియర్ సిటిజన్లకు సహాయం చేస్తాడు మరియు వారికి అవసరమైన వాటిని అందించడం ద్వారా వారికి సేవ చేయడానికి తన చేతులను అందించాడు.



## ఘనంగా గంగాదేవమ్మ తల్లి పండగ మహోత్సవం

**నల్గొండ - విశాలభారతి :** నల్గొండ పట్టణం పరిధిలోని పానగల్ యాదవుల ఆరాధ్య దైవం గంగాదేవమ్మ తల్లి పండగ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగాదేవమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు ,సోదరి సోదరీమణులు, అభిమానులు తదిత



# 'కబ్జాకోరులను వదిలిపెట్టేదిలేదు'



**విశాల భారతి - తుర్కయంజాల్:** తుర్కయంజాల్‌లోని మాసాబ్‌చెరువులో అక్రమంగా మట్టి నింపి కబ్జాకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాకోరులు ఎంతటివారైనా వదిలిపెట్టబోమని, చెరువును కాపాడేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాసాబ్‌చెరువు సర్వే నెంబర్లు 205, 137లో మట్టి నింపిన రెండు ప్రాంతాలను ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి కిషన్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో పెద్ద ఎత్తున అక్రమంగా మట్టిని డంప్ చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారంటూ ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అతిపెద్ద చెరువుల్లో మాసాబ్ చెరువు ఒకటని, దీన్ని కాపాడేందుకు అన్ని విధాలా కృషి చేస్తామన్నారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు కోర్టులో స్టేలు తీసుకొచ్చి మట్టిని డంప్ చేశారన్నారు. మంగళవారం హెచ్‌ఎండీఏ అధికారులు చెరువు పరిశీలనకు వస్తారని చెప్పారు. హెచ్‌ఎండీఏ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లి కోర్టులో కౌంటర్ దాఖలు చేసి చెరువును పరిరక్షించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ రహదారికి పక్కనే చెరువు ఉండటంతో కబ్జాకోరుల కన్ను దీనిపై పడిందని, అక్రమంగా మట్టిపోసి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సర్వే నెంబర్ 137లో రోడ్డు కోసం పెద్ద ఎత్తున మట్టిని నింపినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు, ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మట్టిని పోసినవారితోనే తిరిగి తీసి వేయించాలని, దీనికోసం అయ్యే ఖర్చు మొత్తం వారే భరించేలా చూడాలన్నారు. అమాయక రైతులపై కేసులు పెట్టారని, అసలు దోషులను వదిలిపెట్టారని, వారిపై వెంటనే కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇకపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు జిల్లా చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, ముత్యం రెడ్డి, సామ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ తుర్కయంజాల్ అధ్యక్షులు వేముల అమరేందర్‌రెడ్డి, చెరువు పరిరక్షణ సమితి నేతలు బచ్చిగళ్ల రమేష్, అరుణ్‌కుమార్, కొంతం యాదిరెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, గుండ్ల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కల్యాణ్‌నాయక్, విజయానంద్‌రెడ్డి, గుండా ధన్‌రాజ్, మోహన్‌గుప్తా, కొల్లూరు నిరంజన్‌రెడ్డి, మేతరి శంకర్, కొండ్రు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ అధికారులు గంగ, ఉషారాణి, నిఖేష్, రెవెన్యూఅధికారి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుతో ప్రతి ఇంట్లో వెలుగు




**మణుగూరు - విశాలభారతి :** మణుగూరు పట్టణంలోని శివలింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన కంటి వెలుగు విజయోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలిత కార్యక్రమానికి విచ్చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పుష్పగుచ్చాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ

పేదలకు ఏది అవసరమో దానిపైన మన ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి పెడతారని కంటి సమస్యలతో నేడు ఎన్నో బాధలు పడుతున్న నిరుపేదలకు కంటి వెలుగు కార్యక్రమం గొప్ప వరమని అన్నారు, కంటి వెలుగు కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యం అందించాలని సీఎం కేసీఆర్ లక్ష్యంమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడవద్దు అని మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయమఅన్నారు.రాష్ట్ర ప్రజల అవసరాలు ఆకాంక్ష మేరకు సీఎం కేసీఆర్ పనిచేస్తున్నట్లు వెల్లడించారు కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి కోట్ల రూపాయలు నిధులను కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు.తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు వైద్యం విషయంలో ప్రత్యేక దృష్టి సారించి సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలని 33 జిల్లాలకు మెడికల్ కాలేజీలలో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.సీఎం కేసీఆర్ పేదల సంక్షేమ అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పథకం గడపగడపకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నది అన్నారు. కెసిఆర్ కిట్టు పేరుతో అమ్మాయి పుడితే 13 వేల రూపాయలు ,అబ్బాయి పుడితే 12 వేల రూపాయలు అందిస్తూ వీటితోపాటు 15 రకాల కెసిఆర్ కిట్టును అందిస్తున్నామన్నారు

# పాఠశాలలు తెరిచినా పుస్తకాల జాడలేదు



**జఫర్ గడ్- విశాల భారతి :** పాఠశాలలు తెరుచుకున్నా విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ విషయమై ప్రభుత్వానికి స్పష్టత లేకపోవడం పట్ల ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి ఏడాది పాఠశాలలు తెరిచిన నెలల తర్వాత పాఠ్యపుస్తకాలు తీరిగ్గా అందిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందిస్తామంటూ ఊదరగొడుతున్న సర్కారుకు పాఠ్యపుస్తకాల పంపిణీపై ఇంత అలసత్వం ఏమిటని, ఇలా అయితే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందన్నారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన కడియం శ్రీహరికి ఈ విషయమై పట్టింపు లేదా అని ప్రశ్నించారు.పాఠ్య పుస్తకాలకు టెండర్లు పిలవకుండా, రెండేళ్ల నుండి ప్రధానోపాధ్యాయులకు బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తు పట్ల సోయి లేదన్నారు.పాఠ్య పుస్తకాల ముద్రణ ఇంకా చేపట్టకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్లక్ష్య వైఖరిని వీడి విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని డాక్టర్ కృష్ణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బేతి జైపాల్ రెడ్డి, జఫర్గడ్ మండల మాజీ జడ్పిటిసి పట్టుపురి సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి

**కోదాడ - విశాలభారతి :** చిలుకూరు మండల కేంద్రములో శ్రీశ్రీశ్రీ నాభిశిల (బొడ్రాయి), ముత్యాలమ్మ, లక్ష్మీ తిరుపతమ్మ, మహాలక్ష్మమ్మ, మద్ది రావమ్మ, మదేలయ్య స్వామి, కోట మైసమ్మ, గణపతి విగ్రహల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు, బీ ఆర్ ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలకు దేవాలయాల అభివృద్ధికి కొదవలేదని అన్నారు. గ్రామంలో బొడ్రాయి ఇతర దేవుళ్ళ విగ్రహ ప్రతిష్ట చేసుకోవటం శుభపరిణామక్రమమని వారు అన్నారు. ప్రజలు సుఖశాంతులతో, పాడిపంటలతో కలకాలం సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగరావు, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, చిలుకూరు జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ వద్దేపల్లి కోటేశ్వర రావు, మల్లేపంగు సూరిబాబు, సిద్దేల శ్రీను, అమరారపు ఉపేందర్, బేతవోలు సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి

**కోదాడ - విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం లభిస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బిన్న సంస్కృతులకు నిలయం తెలంగాణ అనీ, ఇక్కడ ఆచారాలు, బిన్న సాంప్రదాయాలకు దేశంలోనే తెలంగాణ ప్రత్యేకం అని అన్నారు. సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో శ్రీ ముత్యాలమ్మ, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, మహాలక్ష్మి, సత్తేమ్మ, మద్దిరావమ్మ, మారెమ్మ, శ్రీ గంగమ్మ, శ్రీ కోట మైసమ్మ, శ్రీ అభయాంజనేయ స్వామి, మదేలయ్య స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, బొడ్రాయి పండుగ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కవితా కాలేజీ వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో సర్వమత సమ్మేళనాల పరిమళానికి తెలంగాణ రాష్ట్రం నిలువుటద్దం అన్నారు. ప్రజల బాగోగులు, ఆపదల నుంచి కాపాడేందుకు ప్రతీ పల్లెలో భక్తి శ్రద్ధలతో బొడ్రాయిని ప్రతిష్ఠాంప జేస్తారన్నారు. దుష్టశక్తులు, ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని విశ్వసిస్తారని తెలిపారు. చిలుకూరు మండల కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన చేసుకున్న గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అన్ని కులాలు కలిసి చేసుకునే ఒకేఒక్క పండుగ బొడ్రాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండ సైదయ్య, సొసైటీ చైర్మన్లు జనార్ధన్, సైదులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్, మాజీ జెడ్పిటిసి బట్టు శివాజీ నాయక్, ఎంపీటీసీ రమణ నాగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా, సర్పంచ్ నందులాల్, నాయకులు కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, తుమ్మలపల్లి భాస్కర్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# 2k రన్ లో జాతీయ జెండాకు అవమానం



**మేడిపల్లి - విశాలభారతి :** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈరోజు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంత్రి మల్లారెడ్డి మరియు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ( 2 k ) రన్ కార్యక్రమంలో జాతీయ జెండాను అవమానపరిచే విధంగా మున్సిపాలిటీ చెత్త వాహనంలో జాతీయ జెండాలను తీసుకెళ్లడం జరిగింది.భారత దేశ పౌరులై ఉండి..ఒకరేమో ఒక పార్టీ కి చెందిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మరొకరు మున్సిపల్ కార్పోరేషన్ కు ప్రధామ పౌరుడై ఉండి. జాతీయ జండాను అగౌరవపరచడం సిగ్గు చేటుని స్థానిక కాంగ్రెస్ నేతలు పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లీగల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి. పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి. పన్నాల శ్రీనివాస్ రెడ్డి. రంజిత్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గాలి మిషన్ షాపు దగ్ధం

**మునగాల - విశాలభారతి :** మండలంలోని రేపాల గ్రామానికి చెందిన సోమపంగు నాగరాజుకు చెందిన గాలి మిషన్ షాపు సోమవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఉదయం వీచిన గాలితో షార్ట్ సర్క్యూట్ కావడంతో షాపు దగ్గర ఎవరూ లేని సమయంలో మంటలు అంటుకోడంతో గుడిసె పూర్తిగా కాలిపోయింది. స్థానికులు మంటలను ఆర్పేయడంతో పక్కనే ఉన్న వరి గడ్డి వాములకు మంటలు అంటుకోకుండా కాపాడగలిగారు. మంటల్లో షాపులోని గాలి మిషన్, వెల్డింగ్ మిషన్ ఇతర సామగ్రి కాలిపోయి సుమారు 50 వేల నష్టం వాటిల్లిందని షాపు యజమాని నాగరాజు తెలిపారు. ఉండడానికి ఇల్లు కూడా లేని నాగరాజుకు జీవనాధారంగా ఉన్న గాలి మిషన్ షాపు కాలిపోవడంతో ఉపాధి కోల్పోయిన నాగరాజును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా తెలంగాణ

**కోదాడ - విశాలభారతి :** కోదాడ పట్టణం పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న పురాతన రామ మందిరాన్ని అత్యాధునిక సుందరంగా తీర్చిదిద్దడంలో భాగంగా సోమవారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వీకుల కాలంలో నిర్మించినటువంటి రామ మందిరంను మరల అత్యాధునిక కట్టడంగా నిర్మించుకోవడం శుభ సూచికమని, దీనితో పాటు ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని, మందిరం నిర్మాణం తర్వాత జరగబోయే బొడ్రాయి మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరూ కుల మత భేదాలు లేకుండా సుఖ సంతోషాలతో ఉత్సవాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని సూచించారు. మందిర నిర్మాణానికి మరియు బొడ్రాయి మహోత్సవానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాము అని సూచించారు.

# గీత కార్మికులు బీసీలు కారా...?



**తొర్రూరు - విశాలభారతి :** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులను అవమానించిందని, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.లక్ష ఆర్థిక సాయం జాబితాలో గౌడ కులస్తులను చేర్చకపోవడం అంతర్యం ఏమిటని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం మానుకోట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగు శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ....గౌడ కులస్తులు బీసీ కులాల్లో లేరా...గౌడులు కులవృత్తికి పనికిరారా...తెలంగాణ ప్రభుత్వం కులగజ్జితో కులాలను అవహేళన చేస్తూ...రాజకీయ పబ్బం గడుపుతుందని మండిపడ్డారు. వృత్తిదారులకు ఆర్థికసాయం అందించడం అభినందనీయమని, కానీ అందులో గౌడ కులస్తులను చేర్చకపోవడం బాధాకరమని అన్నారు. ప్రాణాలను సైతం గుప్పిట్లో పెట్టుకొని ఆకాశమంత తాటి చెట్టు ఎక్కి కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి జీవితంతో పోరాడే ఏకైక వ్యక్తి గౌడన్న అని గుర్తు చేశారు. అలాంటి గౌడన్న బ్రతికున్నప్పుడు లేని ఎక్స్‌గ్రేషియా...చనిపోగానే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం ఎందుకు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఓటు శాతం ఉన్న గౌడ కులాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదో...సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లక్ష రూపాయల సహాయం అందించే కులాల జాబితాలో తక్షణమే గీత కార్మికుల కులాన్ని చేర్చి ఉత్తర్వులు జారీ చేయాలని,అప్పటి వరకు ఈ పథకాన్ని నిలిపివేయాలని కోరారు. ఉత్తర్వులు జారీచేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీత కార్మికులను ఏకం చేసి సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.



# ఘనంగా పాఠశాల రీ ఓపెన్

**విశాల భారతి - అడ్డగూడూరు:** పాఠశాలలు రీ ఓపెనింగ్ సందర్భంగా అడ్డగూడూరు మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మెయిన్ గేట్ ముందు ముగ్గులు వేసి మామిడి తోరణాలు కట్టి బెలూన్స్ కట్టి పాఠశాల విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ప్రిన్సిపాల్ మేడం మరియు ఉపాధ్యాయ బృందం. పాఠశాల దగ్గరికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులు అక్కడి వాతావరణం చూసి ఉపాధ్యాయ బృందం చేసిన ఈ అలంకరణలను చూసి చాలా సంతోషపడ్డారు. పాఠశాలలో తమ పిల్లలను వదిలిపెట్టి వెళుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని చెప్పి పిల్లలంతా వెళ్ళిపోయారు.



## టీడీపీలో చేరిన మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి గంధం రమేష్

**హైదరాబాద్-విశాల భారతి** మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి, మంచిర్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు గంధం రమేష్ తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో టీడీపీలో చేరారు. సోమవారం టీటీడీపీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో పెద్దపల్లి పార్లమెంటు టీడీపీ అబ్జర్వర్ బి.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గంధం రమేష్ కాసాని జ్ఞానేశ్వర్ ను కలిశారు. అనంతరం కాసాని జ్ఞానేశ్వర్ గంధం రమేష్‌కు తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రమేష్ కూడా శాలువా కప్పి కాసానిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ పెద్దపల్లి సత్యనారాయణ, కోటగిరి పాపయ్య, సంగెపు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం

**ఖమ్మం - విశాలభారతి :** భారతీయ జనతా పార్టీ ఆద్వర్యం లో ఈ నెల 15న ఖమ్మం SR&BGNR డిగ్రీ&పీజీ కళాశాల మైదానంలో జరగబోయే బారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి పిలుపునిచ్చారు. చర్ల మండలం లోని వద్దిపేట,చిన మిడిసిలేరు, కత్తిగూడెం,కొత్తూరు,తెగడ పలు గ్రామాలలో బహిరంగ సభ గురించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య అతిధిగా అభినవ సర్దార్ పటేల్,కేంద్ర హోంమంత్రివర్యులు అమిత్ షా పాల్గొంటారని తెలిపారు. నిరుద్యోగలు, విద్యార్థులు, యువతి యువకులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలొచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్, బిట్రగుంట క్రాంతి కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేశ్, మండల అధ్యక్షులు నక్కాకన్నారావు,యడవల్లి శేషగిరి రావు,ఆలెం సమ్మయ్య,బోడిక సోమ రాజు,చిడెం గోపి ,పునెం రాణి,పునెం చంద్ర కళ, సోడి జానకి,కణితి రుక్మిణిపర్సిక శ్రీను, పాల్గొన్నారు.



# గంధంగూడ లో బస్తీ దవఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**విశాలభారతి - గండిపేట్ :** బస్తీ దవాఖానాలు.. ప్రజల ఆరోగ్యానికి దోస్తీ దవాఖానాలు అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడలో బస్తీ దవాఖానను మేయర్ మహేందర్ గౌడ్ కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దు, ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలిఆయన సూచించారు. బస్తీ దవాఖానలు పేద ప్రజలకు దోస్తీ దవాఖానలుగా మారుతున్నాయని పేర్కొన్నారు.ప్రజలకు చేరువలో బస్తీ దవాఖానలు నిర్మించి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రోగాలను ప్రారంభంలోనే గుర్తించి చికిత్స అందించగలిగితే అవి ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవడం సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ సృజనా, మేయర్ మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పద్మావతి పాండు, తలారి చంద్రశేఖర్, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాపయ్య యాదవ్, రావుల కొళ్ల నాగరాజు, రాజిరెడ్డి, సయ్యద్ ఖాజా, కాటెసాయి బాబాగౌడ్, మల్లేష్ యాదవ్,రాజు నాయక్, వెంకటేష్,మరియు వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# పుట్టగొడుగుల వెలుస్తున్న వెంచర్ లు

- నాలా కన్వర్షన్ లేకున్నా ప్లాట్లు కొట్టి అమ్మకాలు.
- పేదవాడి నడ్డి విరుస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు.
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు.




**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి:** పైసా పైసా కూడా పెట్టుకుని నిరుపేదలు భవిష్యత్ తరాలకు ఇంటి నిర్మాణానికి స్థలాన్ని కొనాలనుకోవడం నేటి రోజుల్లో సాధారణమై పోయింది. ఇలాంటి వారిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు నమ్మి మోసపరిచి చివరికి లేఅవుట్, కన్వర్షన్ లేని ప్లాట్లు అప్ప చెప్పి చేతులు దులుపు కుంటున్నారు. తర్వాత వారు ఆ స్థలాల్లో ఇల్లు కట్టుకున్నా లంటే విద్యుత్ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, సక్రమంగా లేక చివరికి ఇంటి నిర్మాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందరికంటే ప్లాట్లు తక్కువ దరికి ఇష్టం అన్ని సదుపాయాలు ఉన్నాయని ప్రగల్భాలు పలికి సామాన్యులను మోసం చేసి డబ్బు కూడా పెట్టుకుని ఆదాయాన్ని రెట్టింపు చేసుకుంటున్నారు. కానీ ప్లాట్లు కొన్న నిరుపేదలు మాత్రం నాలా కన్వర్షన్, లేఔట్ అనుకుని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిజామాబాద్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ప్రతి ఒక్క గ్రామంలో చిన్న వెంచర్ అయినా కలిగి ఉన్నది. విషయం రెవెన్యూ యంత్రాంగానికి కూడా తెలుసు. కానీ ఆ భూమి వ్యవసాయ భూమా? వ్యవసాయ ఏతారా భూమిగా మార్చి నాలా కల్వర్ధం చేసుకుని, పర్మిషన్ తీసుకొని మండల రాజశ్రీ అధికారి ద్వారా (ఆర్డీవో) తహసిల్దార్ క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామపంచాయతీకి 10 శాతం భూమిని లేఅవుట్ చేసిన వెంచర్ లోంచి ఇవ్వాలి. కానీ ఇవేమీ లేకుండా తూ..తూ మంత్రంగా ప్లాట్లను కొట్టి అమ్మకాలు చేపడుతున్నారు దళారులు. దీనికి రెవెన్యూ అధికారులు నిమ్మకు నిరత్తిన విధంగా వ్యవహరించి, చేతులు తెలపగానే తమకేమీ తెలియనట్టు వ్యవహరించడం జిల్లాలోని కొత్తగా కొనుగోలు చేసిన లేఅవుట్లేని ప్లాట్ల ప్రజలకు అమాయకుల పాలిట శాపంగా మారింది. అసలు రెవెన్యూ అంటేనే భూ వివరాలు చూసే శాఖ ఆ పని కూడా సక్రమంగా చేయకపోవడం ఇంతవరకు సమంజసం అని రెవెన్యూ అధికారులు సామాన్య ప్రజలను ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ సిబ్బందికి, గ్రామ సర్పంచ్ కు, ఇంకా అక్కడక్కడ ఉండే బడా నాయకులకు ముడుపుల అప్పజెప్పి లేఅవుట్, నాలా కన్వర్షన్ లేకుండా భూములను ప్లాట్లుగా విభజించి పేదల సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. లేఅవుట్ నాలా కన్వర్షన్ చేసిన భూములలో పార్కు, స్విమ్మింగ్ పూల్, గ్రామపంచాయతీకి పది శాతం భూమి, వదిలి పెట్టాలని నియమ నిబంధనలు ఉన్నాయి. విషయం రెవెన్యూ అధికారులకు సైతం తెలుసు. కానీ వారు పైశాచికానికి ఆశపడి ఏమీ తెలియనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పుట్టగొడుగుల వెలుస్తున్న వెంచర్లపై కలెక్టర్లు ఉన్నతాధికారులు పట్టించుకుని ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి లేఅవుట్ నాలా కన్వెన్షన్ లేని వెంటనే రద్దు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉన్నతాధికా రుల పర్యవేక్షణ లేమితోనే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు హద్దు అదుపు లేకుండా వెంచర్లు చేసే వ్యక్తులు వ్యవహరిస్తు న్నారని ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఒకవేళ నాలా కన్వర్షన్, లేఅవుట్ లేని ప్లాట్లనుకుని ఇల్లు కట్టుకుందాం అంటే అక్కడ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన గ్రామపంచాయతీ అధికారులు, మున్సిపల్ అధికారులు చేయలేరు. అందుకొరకే సామాన్య ప్రజలు నాలా కన్వర్షన్ లేఅవుట్లు ఉన్న ప్లాట్లను కొనుగోలు చేసి దర్జాగా ఇల్లు కట్టుకోవచ్చని ప్రభుత్వ అధికారులు సైతం పేర్కొంటున్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడొద్దు మమ్ములను ఇబ్బందుల గురి చేయొద్దు అన్న రీతిలో అధికారులు వివరించడం కూడా ఒకవైపు న్యాయంగానే ఉంది. ఏది ఏమైనప్పటికి రెవెన్యూ అధికారుల ద్వారా ఏర్పాటైన వెంచర్ ఎనాటికైనా న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా ఉంటాయని అధికారులు సైతం పేర్కొంటున్నారు.

### ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వెంచర్లలో మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం భూ చట్టాల్లో అనేకమైన మార్పులు తీసుకొచ్చింది. కానీ ప్రస్తుతం ప్రభుత్వ భూమిని, అంటే వ్యవసాయ భూమిని, వ్యవసాయతర భూమిగా మార్చి నాలా కన్వర్షన్ లేఅవుట్ పర్మిషన్ తీసుకొని ఏర్పాటుచేసిన ప్లాట్లను ప్రజలు కొనుగోలు చేసి ఇండ్లను నిర్మించుకోవాలి. ఇలాంటి వాటికి గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులు నూతన గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి తీరుతారు. లేఅవుట్ లేని ప్లాట్ లకు గ్రామపంచాయతీ అధికారులు మున్సిపల్ అధికారుల సైతం ఏమీ



చేయలేని పరిస్థితిలో ఉంటారు. దీనిని పేదలు సామాన్య ప్రజలు గమనించాలి.

**మేక బాగారెడ్డి బర్దిపూర్ వాయిస్..**



# ఘనంగా పోలీస్ రన్

**విశాలభారతి - వరంగల్ తూర్పు :** సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ సిపి రంగనాథ్ ఆదేశాను సారము మిల్స్ కాలనీ మట్టేవాడా ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ రన్ లో గల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు పోచం మైదానంలో నుండి O సిటీ వరకు పోలీస్ రన్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మరియు అడిషనల్ కలెక్టర్ అశ్విని ఏసిపి బోనాల కిషన్ మిస్ కాలనీ సిఐ శ్రీనివాసులతోపాటు వివిధ పోలీస్ స్టేషన్ల సిఐలు ఎస్ఐలు ట్రాఫిక్ పోలీస్ సిఐలు ఎస్సైల ఉన్నతఅధికారులు అందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ ప్రావీణ్య జెండాను ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోమ్మల్ల అంబేడ్కర్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమంలో సుమారు 40 మంది సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలోనే భాగంగా సోమవారం రోజు పోలీసులను నిర్వహిస్తున్న కార్యక్రమంలో కూడా వాకర్స్ అసోసియేషన్ ఈ కార్యక్రమంలో భాగస్వాములై పోలీస్ రన్ పాల్గొని కార్యక్రమంలో మూడు పథకాలు సాధించారు రణం శ్రీనివాస్ పార్వతి కృష్ణంరాజు కోదాటి శ్రీధర్ బహుమతులు గెలుపొందారు ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేది మధుసూదన్ సలహాదారులు నాగపురి సంజయ్ బాబు,డిప్యూటీ గవర్నర్ కస్తూరి రాజు, ఉపాధ్యక్షులు గుడిమల్ల మోహన్ కార్యదర్శి సిరంగి రాజ్ కుమార్,క్యాచ్ కుమార్,మల్లేశం,నరిగే లక్ష్మణ్, శ్రీపతి కుమార్ బత్తుల రమేష్, బాబు,కన్నె బోయిన రవి, యాదవ్,బైరి నాగరాజు,తాళ కుమార్,గుర్రపు కిరణ్,వాసురి శ్రీనివాస్,దేవర శ్రీనివాస్, రాజేందర్, గైగోపాల్,ఆకుతోట రాజు,మూర్తి, సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మరింత ముందుకు వెళుతుంది.

**నిజామాబాద్ బ్యూరో -విశాల భారతి.** ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ అభివృద్ధి రంగంలో మరింత ముందుకు వెళ్తుందని రూరల్ ఎమ్మెల్యే టిఎస్ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సోమవారం నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండల కేంద్రంలో నాగపూర్ గేట్ నుండి కె ఎన్ ఆర్ గార్డెన్ వరకు 2K రన్ ను నిర్వహించారు.వికలాంగులకు సీఎం కేసీఆర్ అండగా నిలిచారు అని అన్నారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ..రూరల్ నియోజకవర్గంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు 11 రోజులుగా పండగల జరుపుకుం టున్నామని, ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందిస్తూ కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తున్నాడు అని తెలిపారు.ఎన్నికల మేనిఫెస్టోలో లేని ఎన్నో పథకాలను కేసీఆర్ ప్రవేశ పెట్టి అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని వెల్లడించారు. రాష్ట్రంలో గురుకులను ఏర్పాటు చేసి 60 లక్షల విద్యార్థులకు సంవత్సరానికి ఒక్క విద్యార్థి పై 1.20 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా డ తెలిపారు. వికలాంగులుకు వేయి రూపాయలు అదనంగా పెంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో రూరల్ నియోజకవర్గం లో 5 వేల మంది లబ్ధి పొందుతున్నా రని వెల్లడించారు. ప్రతిపక్షాలు ఏం హామీ తో ప్రజల్లోకి రావలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది..ఆరోగ్య తెలంగాణ కోసం పట్టణ, పల్లె క్రీడ మైదాలను ఏర్పాటు చేసి యువకులు శారీరకంగా, మానసికంగా పట్టిష్టం చేస్తున్నార ని సీఎం కేసీఆర్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రాణాలిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ , ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ , ఆర్డిఓ రవి , 7 వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాస్, వివిధ మండలాలకు చెందిన జడ్పిటిసిలు ఎంపీపీలు వైస్ ఎంపీపీలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్లు, సర్పంచులు ఎంపిటీసీలు ఉపసర్పంచ్లు పార్టీ సీనియర్ నాయకులు స్థానిక ఎమ్మార్వో ఆర్ఐ గారు,పోలీసులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దుమ్ములేపిన మల్లారెడ్డి

**హైదరాబాద్ - విశాల భారతి :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ పీర్జాదిగూడలో నిర్వహించిన 2కే రన్ లో మంత్రి మల్లారెడ్డి డ్యాన్స్ అదరగొట్టారు.డీజే టిల్లు పాటకు మంత్రి మల్లారెడ్డి దుమ్ము లేపారు. రన్ కు వచ్చిన రన్నర్ లను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. తెలంగాణ అన్ని రంగాలలో ఫస్ట్ అని చెప్పుకొచ్చారు. దశాబ్ది ఉత్సవాల లో అన్ని కార్యక్రమాలు సక్సెస్ అయ్యాయని. రాబోయే రోజుల్లో దేశంలో పీఎం కెసిఆర్. తెలంగాణ రాష్ట్రంలో కేటీఆర్ సీఎం అని అన్నారు..



## ఘనంగా తెలంగాణ 2కె రన్

**నల్లగొండ - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో తెలంగాణ 2కె రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ జి కళాశాల నుండి రామగిరి వివేకానంద విగ్రహం మీదుగా క్లాక్ టవర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్, జిల్లా ఎస్పీ కె.అపూర్వారావు ఐపిఎస్ లు పాల్గొని ప్రారంభించారు. అధికారులు, విద్యార్థులు, ప్రజల పెద్ద ఎత్తున 2కె రన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 12వ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య,అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు, ప్రజా పతినిధులు, క్రీడాకారులు, యువతీ యువకులు,పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుబ్బాక నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల - విశాలభారతి :** చిట్యాల మండల కేంద్రంలో కనుకదుర్గమ్మ ఆలయం దగ్గర చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ గుడిపాటి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కౌన్సిలర్ జవాన్ల శ్రీనివాస్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, ఓబిసి డిపార్ట్మెంట్ జంపాల వెంకన్న, మాజీ వార్డ్ మెంబరు రేముడాల మధు, ముత్తిరెడ్డి వినయ్, శ్రీకాంత్, శ్రీనాథ్, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాదేవమ్మ తల్లి పండగ మహోత్సవం

**నల్గొండ - విశాలభారతి :** నల్గొండ పట్టణం పరిధిలోని పానగల్ యాదవుల ఆరాధ్య దైవం గంగాదేవమ్మ తల్లి పండగ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగాదేవమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు ,సోదరి సోదరీమణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**చిట్యాల విశాలభారతి** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం లో అవకతవకలు జరుగుతున్నాయని సోమవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చినటువంటి ఇళ్ల పట్టాలను కొంతవరకు పంపిణీ చేయడం జరిగింది అలాగే కొన్ని సమస్యల వలన మిగతా పట్టాలు పూర్తిగా పంపిణీ చేయలేకపోయాము. కానీ ఈరోజు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో పూర్తిగా అవకతవకలు జరుగుతున్నాయి ముఖ్యంగా గ్రామ సభ ఏర్పాటు చేయకుండా వారి సొంత నిర్ణయాలతో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరకుండా వారి అనుచరులకి ఇండ్ల పట్టాల పంపిణీ చేయడానికి అధికార పార్టీ సమయతమవుతుందని ఆన్నారు. కొట్లాడి తెచ్చుకున్నటువంటి తెలంగాణలో ఇలాంటి పరిస్థితి ఉండడం దురదృష్టకరమని ఎద్దేవ చేశారు.



# నిరుపేదలకు ఆసరాగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**రామన్నపేట - విశాలభారతి :** రామన్నపేట మండలంలోని ఎన్నారం గ్రామంలో రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ సంక్షేమ పథకం పేదోడికి ఆసరా అవుతున్నాయని గతంలో మునుపెన్నడూ చెయ్యని అభివృద్ధి కేవలం కేసీఅర్ తోనే సాధ్యమైందని కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎక్కడా వెనకడుగు వెయ్యని దమ్మున్న నాయకుడు కేసీఅర్ అని అన్నారు. ఎంత నష్టమైనా రైతు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని కేసీఅర్ సారథ్యంలో రాష్ట్రంలో నీళ్ళు, కరెంట్ పుష్కలంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని అన్నారు.ప్రతి గ్రామం సుభిక్షంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష అని ఎన్నారం గ్రామం మీద అపారమైన ప్రేమతోనే ఎక్కువ నిధులిచ్చామన్నారు. అన్ని విధాలుగా ఎన్నారం గ్రామం ముందుండాలనే 1 కోటి పై చిలుకు నిధులు గ్రామానికి కేటాయించామని, 22 లక్షలతో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు పూర్తి చేశామని గ్రామస్థులందరి తోడ్పాటుతోనే ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. మీఅందరికి తోడుగా దేవాలయ పునర్నిర్మాణానికి నా వంతుగా 5 లక్షలు విరాళమిస్తానని అన్నారు.పార్టీలకతతంగా కెసిఆర్ ప్రభుత్వానికి అండగా ఉండి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్, సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి వివిధ హోదాలలో ఉన్న నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నాయకపు శేఖర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు

**దేవరుప్పల - విశాలభారతి :** దేవరుప్పుల మండలం పెద్దమడూరులో పాలకుర్తి నియోజకవర్గ జర్నలిస్ట్ గా బాధ్యతలు నిర్వహిస్తూ జర్నలిజంలో తనదైన శైలిలో ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఎన్నో సంచలనాత్మకమైన వార్తలు ఎప్పటికప్పుడు సమాజానికి అందిస్తూ టీయుడబ్ల్యూజే (ఐజేయు) జనగామ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యనిర్వాహక సభ్యులు నాయకపు శేఖర్ గౌడ్ జన్మదినోత్సవము సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు వి5 న్యూస్ గుండు సుధాకర్, వి3 న్యూస్ దూదిమెట్ల సోమలింగం న్యూస్ తెలంగాణ భాషిపాక ఎల్లేష్ ప్రజాజ్యోతి దినపత్రిక పేరపు నరేష్ నిఘా న్యూస్ దీకోండ విష్ణు జై భీమ్ తెలంగాణ న్యూస్ పత్తిపురపు శేఖర్ 6టీవి నల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## జిలుకర వెంకన్నకు ఘనంగా సన్మానించిన దేవరుప్పుల మండల కార్యదర్శులు

**దేవరుప్పల - విశాలభారతి :** అమెరికా ఫ్లోరిడాలోని ఎస్ ఏ ఏ పి యూనివర్సిటీ నుండి ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన దేవరుప్పుల గ్రామ పంచాయతీ కార్యదర్శి డాక్టర్. జిలుకర వెంకన్నను ఇవాళ మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మండల పంచాయతీ కార్యదర్శులు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తాటి సురేష్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు పాండు, సంతోషిని,మధు,అంజలి,అమరేందర్,శ్రీకాంత్,క్రాంతి,శివారెడ్డి,దినేష్,మధుకర్,శ్రీకాంత్ గౌడ్,రాజు,భాగ్యరాజు,శ్వేత,నాగరాణి,ఫర్జానా,వాణిశ్రీ,అశ్విని,కళ్యాణి,సంధ్యారాణి,అనిల్,సంపత్,రాంబాబు, వేంకటేశ్వర్లు,యాకన్న,స్వప్న,ప్రవీణ్,అజయ్, నసీరోద్దిన్,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు

**తొర్రూరు - విశాలభారతి :** ఈనెల 15న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటున్నారని, ఈ బహిరంగ సభకు బీజేపి శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని బీజేపి పార్టీ కార్యాలయంలో తొర్రూరు అర్బన్, రూరల్, పెద్దవంగర, రాయపర్తి మండలాల బీజేపీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ సామర్ధ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రగ్రామిగా నిలిచిందని, కరోనా విపత్తు తో ప్రపంచవ్యాప్తంగా అనేక అగ్రదేశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో అతలాకుతలం అవుతుంటే...నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ మాత్రం సురక్షితంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడం వారి నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమ కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం ఎలాంటి వివక్ష లేకుండా అధిక శాతం నిధులు మంజూరు చేసి ఆదుకుంటున్నారని తెలిపారు. ఇటీవలే తెలంగాణకు 12 మెడికల్ కళాశాలలు మంజూరు చేసి తెలంగాణ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్ రెడ్డి, తొర్రూరు అర్బన్, రూరల్, రాయపర్తి మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్, వడ్లకొండ రవి, జిల్లా నాయకులు రంగు రాములు, పరుపాటి రామ్మోహన్ రెడ్డి, గడ్డం నరేందర్, అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజుకుమార్, నూనె అనిల్, ఎనగందుల శ్రావణ్, వినయ్ శర్మ, సాయిని రవి, నవీన్, శివ, సంతోష్, యాకన్న, సురేష్, సాయి, శ్రీరాములు మరియు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పీజీటీ, టీజీటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.

**నిజామాబాద్ బ్యూరో- విశాలా భారతి.** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో పీజీటీ, టీజీటీ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ భానుమతి సోమవారం తెలిపారు.

పిజిటి జువాలజీ , బోటనీ ఇంగ్లీష్ ,తెలుగు 2 టీజీటీ హిందీ , తెలుగు పోస్టులకు పీజీ, బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళ, బుధ వారాలలో డెమో ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడుతుందన్నారు వీరికి వేతనం నెలకు 18 వేల రూపాయలు చెల్లించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# భద్రకాలి చెరువు కబ్జా చేస్తున్న బిఆర్ఎస్ నేతలు



**విశాలభారతి - వరంగల్ బ్యూరో:** హన్మకొండ భద్రకాళి చెరువును బిఆర్ఎస్ పార్టీ నాయకులు కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మీడియా ప్రతినిధులు తమవెంట తీసుకెళ్లి పద్మావతి దేవాలయం లోని జయ నర్సింగ్ కాలేజి ప్రాంతం లో ఉన్న భద్రకాళి చెరువు ఎఫ్.టి.ఎల్ లోని చెరువును కబ్జా చేస్తున్న ప్రదేశాన్ని చూపించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు .అధికార పార్టీ నాయకుల కబ్జాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని అన్నారు.బడి,గుడి,చెరువులను కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులకు పట్టించుకోకపోవడం లేదని అన్నారు.రెవెన్యూ అధికారులకు తెలిసిన స్థానిక ప్రజాప్రతినిది అండదండలతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.భద్రకాళి చెరువు శిఖం లోని ఎఫ్.టి.ఎల్ ఇతర ప్రాంతం నుండి లారీల ద్వారా మట్టిని తెచ్చి చదును చేస్తున్నారని అన్నారు.అధికార పార్టీ నాయకులు అమ్మవారి చేరువుతో పాటు నగలు కాజేసే ప్రయత్నం చేస్తారు. వీరిని భక్తులు ఓ కంట కని పెట్టాలని అన్నారు.చెరువుల కబ్జాలు పాల్పడుతున్న అధికార పార్టీకి చెందిన నాయకు భరతం పట్టి ప్రజల్లో నిలదిస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొంతం యాదిరెడ్డి సేవలు మరువలేనివి



**విశాల భారతి - తుర్కయంజాల్ :** ఇబ్రహీంపట్నం ప్రాంతంలో మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన ఘనత కొంతం యాదిరెడ్డికే దక్కుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కొనియాడారు. తుర్కయంజాల్‌లో కొంతం యాదిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డికి శాలువా కప్పి కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని అనేక గ్రామాల్లో తన సొంత ఖర్చులతో తెలంగాణ ధూంధాంలు నిర్వహించిన ఘనత యాదిరెడ్డిదన్నారు. వక్తగా, కళాకారుడిగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపారన్నారు. టీఆర్ఎస్ నాయకుడిగా తుర్కయంజాల్‌లో బీ ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి యాదిరెడ్డి కృషి చేస్తున్నారని, భవిష్యత్‌లో ఆయనకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, ముత్యం రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, వేముల అమరేందర్ రెడ్డి, విజయానంద్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, గుండా ధనరాజ్, గుండ్ల రాజిరెడ్డి, మేతరి శంకర్, మహిళా అధ్యక్షురాలు అశ్విని పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరికి అండగా ఉంటా

**ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు**



**హుజూర్ నగర్ - విశాలభారతి :** మఠంపల్లి మండల పరిధిలోని పాత దోనబండ తండా గ్రామ యువకులకు ఇచ్చిన హామీ ప్రకారం దేవాలయ నిర్మాణంలో తన వంతు సహకారం అందించిన పిల్లుట్ల రఘుకు గ్రామస్తులు, యువకులు భారీ ఎత్తున స్వాగతం పలికి ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ తను ఇచ్చిన మాట ప్రకారం దేవాలయానికి పెయింటింగ్, అయ్యగార్లకు దాదాపు 5 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. మూడు రోజుల పాటు గ్రామస్థులందరూ వేద మంత్రాల మధ్య నియమ నిష్టతో ఉండటం అభినందనీయం అని అన్నారు. గిరిజనులు అంత తన స్వంత మనుషులు అని మీ పక్క గ్రామం నుండి చిన్న కుటుంబం నుండి వచ్చిన వాడిని అని అన్నారు. అనేక కష్టాలను భరించిన వాడిని మీ పిల్లల భవిషత్తు కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న అని తెలిపారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంఛార్జి కుక్కల వెంకన్న, తండా పెద్దలు, దేవాలయం కమిటి సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




**సూర్యాపేట - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టూ 2కే రన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభించారు. 2కె రన్ కొత్త బస్టాండ్ నుండి సద్దుల చెరువు ట్యాంక్ బండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ తెచ్చిన తెలంగాణ ఫలితాలను కొత్త తరం ఎంజాయ్ చేయాలని, ఫలితాలను అందిపుచ్చుకుని యువతీ యువకులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం సాధించిన తర్వాత కేసీఆర్ సర్కారు యువత బాగుకు, వారి సంక్షేమం కోసం తపిస్తు న్నదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా, ప్రైవేట్ లో ముఖ్యంగా ఐటీ రంగంలో అవకాశాల కల్పనకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నది. 2014కు ముందుతో పోల్చితే గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగావకాశాలు మెరుగయ్యాయని అన్నారు. యువత వ్యసనాలకు బానిసకాకుండా విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం వినూ త్న మార్పులు తీసుకువచ్చిందన్నారు. నిరుపేద విద్యార్థుల కోసం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ఉన్నత విద్య కోసం స్కాలర్ షిప్‌లు అందిస్తున్నదన్నారు. ఉద్యోగాల కల్పన కోసం ప్రణాళికతో ముందుకెళ్తున్నదన్నారు. ముందుగా మన ఉద్యోగాలు మన బిడ్డలకే దక్కాలన్న లక్ష్యం తో సమైక్య రాష్ట్రంలో ఉన్న జోనల్ విధానంలో సీఎం కేసీఆర్ సమూల మార్పులు తెచ్చారన్నారు. ఉద్యోగుల పదోన్నతులు, బదిలీల విషయంలో శాస్త్రీయత లోపించడం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకున్న సీఎం కేసీఆర్ పాత జోనల్ విధానాన్ని సమూల ప్రక్షాళన చేశారన్నారు. 95 శాతం ఉద్యోగాలు ఈ ప్రాంత బిడ్డలకే దక్కాలన్న ల క్ష్యంతో కొత్త జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాకే హక్కులను సాధించుకోగలిగాం అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెచ్చిన కల్యాణ లక్ష్మి, రైతుబంధు ,రైతు బీమా ,ఆసరా పెన్షన్ల ,వంటి ఎన్నో పథకాలు తెలంగాణ తెలంగాణ రాష్ట్రం లో, ఇక్కడి ప్రజల జీవితాల్లో అలుముకున్న చీకట్లను పారద్రోలాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే, ముఖ్యమంత్రిగా కేసీఆర్ కాకపోతే,మెడికల్ కాలేజీలు రాకపోయేవి అన్నారు. వచ్చిన మెడికల్ కాలేజ్ లతో ఎంతో మంది యువత వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇవన్నీ మరి రాష్ట్ర ఏర్పాటు వల్లనే సాధ్యమైందని మంత్రి అన్నారు. యువతీ యువకులు ప్రభుత్వం అందించే తోడ్పాటు ను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని మంత్రి జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్ ఛైర్మన్ అన్నపూర్ణ, జడ్పీ వైస్ ఛైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి అధికారులు పోలీసు సిబ్బంది యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కొరకు కృషి



**నల్లగొండ - విశాలభారతి :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో యస్.పి అపూర్వ రావు నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# 29 లక్షలే ఇల్లు

**నల్గొండ - విశాలభారతి :** గత కొద్ది కాలంలో హైదరాబాద్ దీటుగా అభివృద్ధి చెందుతున్న నల్లగొండ. ఇది ముందుగానే గమనించిన పద్మశ్రీ టౌన్షిప్ సంస్థ అన్నపర్తి వద్ద హౌసింగ్ ప్రాజెక్టు ను పూర్తి తీసుకొని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో 29 లక్షల కే ఇల్లును ముందుకు తీసుక వస్తున్నట్లు తెలిపారు. నిత్య నూతనంగా కొత్త అంగులతో అభివృద్ధి చెందుతున్న నల్లగొండ పట్టణ కేంద్రానికి అద్దంకి హవేకి సమీప దూరంలో చర్లపల్లి నుండి బుద్ధారం మధ్యలో మరియు సేట్ హైవేకి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో శ్రీ పిజెఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ మెగా వెంచర్ తక్షశిల నీలగిరి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అనుమతు నూతన ఇంటి నిర్మాణం కోసం అన్ని వసతులు కల్పిస్తూ ఓపెన్ ప్లాట్ ని సులభతర మైన ఈఎంఐ పద్ధతిలో నల్లగొండ ప్రజలకు అందిస్తున్న సంస్థ తెలిపింది. కాలుష్యానికి దూరంగా ప్రశాంత వాతావరణంలో ఇల్లు నిర్మించుకోవడానికి అణువైన స్థలం మరియు అందుబాటు ధరలతో ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. తక్షశిల నుంచి నల్గొండ వరకు 24 గంటలు ఎలక్ట్రికల్ బస్సు ని ఉచిత సర్వీస్ ని అందిస్తునట్లు చెప్పారు. వెంచర్ మెగా ప్రాజెక్టు 50 ఎకరాల ప్రాజెక్టు. 7:30 ఎకరాల విస్తీర్ణంలో పూర్తి వాస్తు ఉన్న వెంచర్ అని అన్నారు. పూర్తి వాస్తు ప్రకారం ఇంటి నిర్మాణం చేయడం ప్రత్యేకత అని వివరాలకు 9100789532 సంప్రదించండి అన్నారు.





## బీసీ ఋణాలు గౌడ్స్ కూడ వర్తింపజేయాలి

**మహబూబాబాద్ - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఋణాలు సంక్షేమ పథకాన్ని ప్రకటించిన వాటిల్లో గౌడ కులస్తులను చేర్చనందుకు నిరసనగా గార్లలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా మెమోరాండం పలు అధికారులకు అందజేశారు. బీసీ రుణాలతో పాటు ఏజెన్సీ ఏరియాలో కూడా కల్లుగీత కార్మికులకు గీత బీమా సౌకర్యం చేకూర్చాలని మరియు గతంలో సొసైటీలు ఉన్నట్లుగా ఏజెన్సీ ఏరియాలో కూడా సొసైటీలను పునరుద్ధరించాలని రాష్ట్రంలో గౌడ్స్ అందరికీ ఇచ్చినట్లు 50 సంవత్సరాలు పైబడిన వారికి కూడా ఏజెన్సీ ఏరియాలో పెన్షన్ సౌకర్యం కల్పించాలని, తదితర డిమాండ్లతో గార్ల తహసిల్దార్ కు మరియు ఎండిఓ కు వినతి పత్రం అందజేశారు.

## కాపరబోయిన గురువయ్యకు విప్లవ జోహార్లు



**మహబూబాబాద్- విశాలభారతి :** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బాలాజీ పేట గ్రామ కమిటీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కాపర బోయిన గురువయ్య గత రాత్రి గుండె నొప్పితో అకాల మరణం చెందాడు. ఆయన మరణం పట్ల సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ బాలాజీ పేట గ్రామ కమిటీ విచారణ వ్యక్తం చేస్తూ కామ్రేడ్ గురవయ్య భౌతిక కాయంపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు. కమిటీ సభ్యులు తోకల వెంకన్న గ్రామ కార్యదర్శి కొత్త రామదాసు ఎర్రమళ్ళవెంకన్న గుడిబోయిన రమేష్ లు అరుణ పతాకాన్ని కప్పి పుష్ప గుచ్చాలతో విప్లవ జోహర్లు తెలిపారు. గురవయ్య యుక్త వయసు నుండి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో కామ్రేడ్ గడ్డం వెంకట్రామయ్య (దొరన్న) నాయకత్వంలో పనిచేస్తు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహిస్తున్న అనేక ప్రజా పోరాటాలలో చురుకైన పాత్ర పోషించాడని అనేక ఆటు పోట్లను. నిర్బంధాలను తప్పుడు కేసులను అధిగమించి తాను నమ్మిన రాజకీయాల కోసం ఎర్రజెండాను ఎత్తిపెట్టి తన తుది శ్వాస వరకు ఆ మార్గంలో పయనించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడిపోయిన బిక్షం నిమ్మరబోయిన సహదేవు, వై వెంకటేష్, భూక్య నాగేశ్వరరావు, వై పెద్ద వెంకన్న, చిర్ర నరేష్, సురబోయిన లక్ష్మీనారాయణ, కుషిని వెంకన్న, పిడిఎస్యు జిల్లా నాయకులు కొత్త శ్రీ కేస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వడ్డెర్ల సమస్యలకు పరిష్కారం చూపాలె..




**ముషీరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలో వడ్డెర కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపాలని తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అయిల మల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వడ్డెర కులస్తుల ఎజెండా ఒకటేనని బీసీ వర్గం నుండి తొలగించి ఎస్టీ వర్గంలో చేర్చాలని డిమాండ్ చేశారు. మనకు కల్పించిన హక్కులను సాధించుకోవడమే లక్ష్యంగా ముందుకు పోవాలని సూచించారు. వడ్డెర కులస్తుల జాబితా ప్రభుత్వానికి అందించడానికి వడ్డెర సమగ్ర సర్వే చేపడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వడ్డెర కులస్తులను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల శ్రీనివాస్, వరికుప్పల వెంకటేష్, గండికోట కుమార్, వరికుప్పల శ్రీశైలం, శివరాత్రి, వెంకటేష్, సమ్మయ్య, తిరుపతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా.. పెద్దపల్లి సత్యనారాయణ, మణి రాం సింగ్ నియామకం.

**హైదరాబాద్-విశాల భారతి** తెలుగు నాడు కార్మిక సంఘం (టీఎన్టీయూసీ) అనుబంధ సంఘం సింగరేణి కాలారీస్ లేబర్ యూనియన్ కు నూతనంగా అధ్యక్షుడుగా పెద్దపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా టి.మణి రాం సింగ్ నియమితులయ్యారు. టీఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కే బోస్ సూచన మేరకు తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వీరి నియామక ఉత్తర్వులను జారీ చేశారు.

# రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే కాంగ్రెస్ లక్ష్యం



**తొర్రూరు - విశాల భారతి :** మాయమాటలతో మరోసారి మోసం చేయడానికి సిఎం కేసీఆర్ సిద్ధమవుతున్నాడని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుంచు సంతోష్ మాట్లాడుతూ...గత తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం మరొక కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. మూడవసారి అధికారం చేపట్టడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిగజారుడు ప్రకటనలు చేయడం సిగ్గుచేటని, గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సబ్బండ వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అట్టి పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేసిన ఏకైక ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వామని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలనలో నియోజకవర్గ ప్రజలు విసుకు చెందారని, వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి ప్రజలు ఎర్రబెల్లి పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం జరగాలంటే...ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రంలోని రాబోయే ఎన్నికలకు సిద్ధమవ్వాలని జన సేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జిగా తొర్రూర్ మండల పరిధిలోని గుర్తూరు గ్రామానికి చెందిన వెల్తూరి నగేష్ ని ప్రకటించిన జనసేన పార్టీ అధ్యక్షుడు



## ఫార్మా రంగంలో ఇండియా స్పీడ్...




**తార్నాక,విశాల భారతి:** ప్రపంచదేశాల్లో భారతదేశం ఫార్మరంగంలో ముందువరుసలో ఉందని ఇండియన్ ఫార్మా స్యూటికల్ అసోషియేషన్ అధ్యక్షులు డా.టి.వి.నారాయణ పేర్కొన్నారు.తార్నాకలోని సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహావిధ్యాలయ వార్షికోత్సవ వేడుకలు ఐపిఏ .. ఎస్ఎఫ్ ఎస్ఎన్వీపీఎంవి స్టూడెంట్స్ చాప్టర్ వేడుకలు సోమవారం స్థానిక మర్రి కృష్ణా రెడ్డి హాల్లో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలో విద్యార్థులతో సందడిగా మారింది.ఫుల్ కుషిగా అమ్మాయిలు ఎంజాయ్ చేసి ఆటలు ఆడి పాడి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ ఫార్మా స్యూటికల్ అసోషియేషన్ అధ్యక్షులు డా.టి.వి.నారాయణ హాజరై మాట్లాడుతూ హైదరాబాద్ లో ఫార్మాసీ ఆవిర్భావంతో ఫార్మారంగం ఇంకా ముందు వెల్లడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం ఇండియన్ ఫార్మస్యూటిక్ అసోషియేషన్ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ఎన్ఎపిఎంవి చైర్మన్ డా.బి.ప్రభాశంకర్ మాట్లాడుతూ సమాజ ఆరోగ్య భద్రతలో ఫార్మసీ విద్య పాత్ర ఎంతో ఉందన్నారు. త్వరలో నగరంలో ఇండియన్ ఫార్మాసీట్యూకల్ కాంగ్రెస్ ను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ రంగంలో విద్యార్థులకు ఎన్నో ఉపాది అవకాశాలు ఉన్నాయన్నారు.ఈ సంవత్సరంలో కాలేజీలో మరో మూడు పీజీ కొత్తకోర్సులను ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు.విదేశీ యునివర్సిటీలతో ఎంవోయూ కుదుర్చుకున్నామని అధ్యాధునిక సౌకర్యాలతో ఇక్కడ విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎస్ఎన్ఎపిఎంవి గౌరవ అధ్యక్షులు వి.సాయినాథ్ శాస్త్రీ , ప్రిన్సిపల్ డా . టి. సరస్వతి జోష్ణా,డైరెక్టర్ డా.ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయన్నారు. . వివిధ విభాగాల్లో రాణించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు ఆశ్వీన్ మార్గమ్,ఫార్మసి కాలేజ్ అసోషియేషన్ అధ్యక్షులు టి.జయపాల్ రెడ్డి,ఫార్మసీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోషియేషన్ చైర్మన్ డా. కె. రామ దాస్,సాయినాథ్ చారి,తో పాటు పలువురు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తేలుకాటుకు వైద్యం దొరకని స్థితిలో స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గం



**జఫర్ గడ్ - విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని తీగారం గ్రామంలో తేలుకాటుతో చిన్నారి వైష్ణవి మృతి చెందిన ఘటనపై ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ విచారం వ్యక్తం చేశారు. చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. భౌతికకాయంపై పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంతో అభివృద్ధి చేశామని డబ్బా కొట్టుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో తేలుకాటుకు కూడా వైద్యం అందించలేని పరిస్థితిలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దశాబ్ది ఉత్సవాల పేరిట వేలకోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్న కెసిఆర్ సర్కారు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నియామకంపై నిర్లక్ష్యం చేస్తోందన్నారు.నియోజకవర్గానికొక వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నించారు. జఫర్గడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ సర్జన్, జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్టు లేకుండా నెట్టుకొస్తున్నారని విమర్శించారు. వైద్యులు లేకపోవడం వల్లనే చిన్నారి వైష్ణవి మృతి చెందిందన్నారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన రాజయ్య ఈ విషయమై ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చిన్నారి మృతికి నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పాప మృతి పట్ల ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ప్రకటించాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల నియామకంపై దృష్టి పెట్టాలని కోరారు.లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భేతి జయపాల్ రెడ్డి,మండల మాజీ జడ్పిటిసి పట్టాపురి సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మార్పు తీసుకొచ్చే సత్తా

# బండి సంజయ్ కు ఉంది

- కేంద్ర మాజీమంత్రి ప్రకాశ్ జవదేకర్ వ్యాఖ్యలు



**విశాలభారతి స్టేట్ బ్యూరో:** తెలంగాణలో మార్పు తీసుకొచ్చే సత్తా బండి సంజయ్ కు ఉందని కేంద్ర మాజీమంత్రి ప్రకాశ్ జవదేకర్ అన్నారు. మోదీ 9 ఏళ్ల పాలనలో తెలంగాణలో రోడ్ల నిర్మాణానికి 1 లక్షా 9 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించారని చెప్పారు. గత 70 ఏళ్లలో తెలంగాణలో 2 వేల కి.మీల మేరకు రోడ్లు నిర్మిస్తే... మోదీ 9 ఏళ్ల పాలనలో అంతకుమించి రోడ్ల పనులు ఈ కొనసాగుతున్నాయని చెప్పారు. దేశ వ్యాప్తంగా మోదీ పాలనలో 50 వేల కి.మీల మేరకు రోడ్ల పనుల నిర్మాణం జరుగుతోందన్నారు. మహజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కరీంనగర్, సిద్దిపేట, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, దూది శ్రీకాంత్, రావు పద్మ, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావులతో కలిసి హుస్నాబాద్ నియోజకర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామానికి విచ్చేశారు. ఎల్కతుర్తిసిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.

ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ ప్రజా సంగ్రామ యాత్రతో బండి సంజయ్ తెలంగాణలో తిరిగి పార్టీని బలోపేతం చేశారు. తెలంగాణలో మార్పు తీసుకొచ్చే సత్తా బండి సంజయ్ కు ఉందనే నమ్మకం నాకుంది. నితిన్ గడ్కరీ ఎట్లనో బండి సంజయ్ కూడా అట్లనే ఉన్నాడు.. పని మొదలు పెడితే పూర్తి చేసి తీరుతారు.. మోదీ ప్రభుత్వం ఏర్పడి 9 ఏళ్లు పూర్తయినందున మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చాను. అందులో భాగంగా ఎల్కతుర్తి -సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించేందుకు సముద్రాలకు వచ్చాను. ఈ రహదారి పనులు పూర్తయితే సిద్దిపేట, హుస్నాబాద్, ముల్కనూర్, ఎల్కతుర్తి సహా 14 గ్రామాల ప్రజలకు మేలు ఉపయోగపడుతోంది అన్నారు. కాంగ్రెస్ పాలనలో రోడ్లు వేస్తే ఏడాది దాటితే దెబ్బతింటాయి. అటల్ బిహారీ వాజ్ పేయి హయాంలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చి జాతీయ రహదారుల పనులు చేపట్టారు. 5 ఏళ్ల పాటు రోడ్లు దెబ్బతిన్నా కాంట్రాక్టర్ భరించేలా నిబంధన విధించారు. మోదీ పాలనలో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపడుతున్నారనీ తెలిపారు. కేసీఆర్ పాలనలో రోడ్ తక్కువ అవినీతి ఎక్కువ. 1948లో నిజాం పాలన నుండి తెలంగాణకు విముక్తి లభించింది. 2 వేల 500 కిలోమీటర్లు మాత్రమే రోడ్ల పనులు జరిగితే మోదీ హయాంలో 9 ఏళ్లలోనే అంతకుమించి రోడ్ల పనులు జరిగాయనీ పేర్కొన్నారు. మోదీ సర్కార్ పనులు అద్భుతంగా ఉన్నాయి. అవినీతి లేదు. మోదీ కేబినెట్ లో ఒక్క మంత్రిపై కూడా అవినీతి మచ్చ లేదు. లక్షా 9 వేల కోట్ల రూపాయలు తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. 9 ఏళ్లలో 50 వేల కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారుల పనులు చేపట్టారు. ఉమ్మడి ఏపీ రాష్ట్ర ఇంఛార్జీగా ఉన్న సమయంలో తెలంగాణ కోసం మేం పోరాడినం. రాజ్యసభలో నేను కూడా తెలంగాణ అంశాన్ని ప్రస్తావించాను. అందరం పోరాడినందునే తెలంగాణ వచ్చింది. కానీ 9 ఏళ్లలో తెలంగాణ అవినీతిమయమైంది. కుటుంబ పాలన కొనసాగుతోంది. మళ్లీ ఎన్నికల తరువాత ఇక్కడికి వస్తా. బండి సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీని అధికారంలోకి తీసుకొస్తారనే నమ్మకం నాకుందనీ చెప్పారు. ఇక్కడికి రోడ్ల పనులు ఎట్లా జరుగుతున్నాయనే అంశాన్ని ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించడానికి ఇక్కడికి వచ్చాను. ముగ్గురు జిల్లా అధ్యక్షులు, స్థానిక నేతలు ఇక్కడికి వచ్చారు. మస్కట్ నుండి వచ్చిన వ్యక్తి కరోనా వ్యాక్సిన్ రెండు డోసుల కోసం రూ.14 వేలు ఖర్చు పెట్టారని చెప్పారు. మరి మీరెంత ఖర్చు చేశారు. మీ అందరికీ మోదీ ఫ్రీగా వ్యాక్సిన్ డోసులను అందించారు. మూడేళ్లపాటు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత మోదీదే. పీఎం ఆవాస్ యోజన కింద తెలంగాణకు 2.4 లక్షల ఇండ్లు ఇచ్చింది. మరుగుదొడ్లు, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది కేంద్రమే. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే ఇక్కడికి వచ్చాను. ప్రతి ఒక్కరూ 8919847687 నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి బీజేపీకి మద్దతు తెలపాలని కోరుతున్నా. 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 14 ఎంపీ సీట్లు రావడం ఖాయం అన్నారు.

# పటాన్ చెరులో ఘనంగా తెలంగాణ రన్

**పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు-విశాలభారతి :** నాడు స్వరాష్ట్ర సాధనలో.. నేడు బంగారు తెలంగాణ రూపకల్పనలో యువత పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇక్రిసాట్ నుండి పటాన్ చెరు మైత్రి మైదానం వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ప్రారంభించారు. అనంతరం స్వయంగా రన్ లో పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో తెలంగాణ యువత మెరుగైన ప్రతిభ కనబరుస్తోందని తెలిపారు. ప్రధానంగా క్రీడలు, విద్య వైద్యం, ఉపాధి రంగాల్లో రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ సమస్య యువత పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ కు బానిస కాకుండా క్రీడల వైపు దృష్టి మళ్లించాలని విజ్ఞప్తి చేశారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యత లభించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్ పూర్ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డీఎస్పీ భీమ్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సిఐలు, ఎస్సైలు, యువకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సొంత నిధులతో సిసి రోడ్డు పనులు



**పటాన్ చెరు-విశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపాలిటీ ప్రగతికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు లింగమయ్య కాలనీలో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. 250కి పైగా కాలనీలలో అతిపెద్ద మున్సిపాలిటీగా ఉన్న అమీన్పూర్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధానంగా ప్రతి ఇంటికి మంచినీరు అందించాలన్న సమన్వత లక్ష్యంతో మూడు భారీ రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని, పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జోధ్‌పూర్ ఐఐటీలో సైంటిఫిక్ ఆఫీసర్ పోస్టులు



**విశాలభారతి స్టేట్ బ్యూరో:** ఐఐటీ Jodhpur Recruitment 2023|కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయాలజీ తదితర విభాగాలలో చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IITJ) ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను బట్టి సంబంధిత స్పెషలైజేషన్‌లో పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం కలిగి ఉండాలి. రాతపరీక్ష(Written Test), స్కిల్‌టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

**మొత్తం పోస్టులు : 04**

**పోస్టులు :** చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ తదితరాలు.

**విభాగాలు :** కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయాలజీ తదితరాలు

అర్హతలు : పోస్టులను బట్టి సంబంధిత స్పెషలైజేషన్‌లో పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం కలిగి ఉండాలి.

**వయసు:** 5057 ఏండ్లు ఉండాలి.

**జీతం:** నెలకు రూ.101500 నుంచి రూ.159100

**ఎంపిక :** రాతపరీక్ష, స్కిల్‌టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు : ఆన్‌లైన్‌లో

**చివరి తేది: జూన్ 17**

వెబ్‌సైట్ : https://www.iitj.ac.in/



## రెరాకు పూర్తి స్థాయి చైర్మన్ నియామకం

**విశాల భారతి - హైదరాబాద్:** టి ఎస్ రెరాకు పూర్తిస్థాయి అధికారిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. సీడీఎంఏగా విధులు నిర్వహిస్తున్న డా. ఎన్ సత్యనారాయణను టీఎస్ రెరా చైర్ పర్సన్‌గా నియమించినట్లుగా తెలిసింది. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ పూర్తి స్థాయి భాద్యతలు నిర్వర్తించగా, ఆయన తర్వాత చీఫ్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న శాంతా కుమారి తాత్కాలిక హోదాలో అదనపు విధులను నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో పూర్తి స్థాయి చైర్మన్ నియామకం జరగాలని కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వర్గాలతో పాటు, ప్రభుత్వ పెద్దలు భావించారు. తాజాగా సీడీఎంఏ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణకు భాద్యతలను తెలంగాణ ప్రభుత్వం కట్టబెట్టింది.



# కార్యకర్త దప్పు గొవర్దన్ తో ముచ్చటించిన ప్రకాశ్ జవదేకర్

మహజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా మల్యాల విచ్చేసిన కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ బీజేపీ కార్యకర్త దప్పు గొవర్దన్ రెడ్డి నివాసానికి వెళ్లి తేనీరు సేవించి కాసేపు కుటుంబ సభ్యులతో గడిపారు. అనంతరం మల్యాల గ్రామంలోని రేషన్ షాపును ఆకస్మికంగా సందర్శించి రేషన్ తీసుకుంటున్న 80 ఏళ్ల లింగవ్వతో ముచ్చటించారు.రేషన్ బియ్యం కోసం డబ్బులు ఇస్తున్నావా? అని అడగాగ 3 ఏళ్లుగా పైసా ఇవ్వకుండానే ప్రతినెలా 6 కిలోల చొప్పున బియ్యం తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఘనంగా మల్లాపూర్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్ జన్మదిన వేడుకలు

**నాచారం - విశాలభారతి :** వేడుకలకు హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ అంజయ్య బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కుంతి కృష్ణ, సతష్, మారుతీరావు,ప్రసాద్(పాండు)ప్రవీణ్,దుర్గయ్య,స్వామి,జయరాజ్, జీకే రమేష్, మల్లేష్, సుధాకర్, సాయికుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, రఘు,పార్టీ శ్రేణులు అభిమానులు భారీ తరలి వచ్చారు

## నిరుపేద కుటుంబానికి ఆరెంజ్ ట్రావెల్స్ ఆర్థిక సహాయం

**బాల్కొండ - విశాలభారతి :** ఇటివలే జరిగిన రోడ్డు ప్రమాదంలో బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం,అంక్సాపూర్ గ్రామానికి చెందిన రవి కుమార్ మరణించారు. ఇతనిది నిరుపేద కుటుంబం.డిగ్రీ,ఇంటర్,పదవ తరగతి చదువుతున్న ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.కుటుంబాన్ని నడిపించాల్సిన పెద్ద దిక్కును కోల్పోవడంతో వారి కుటుంబం తీవ్ర దుఃఖంలో పాటు దిక్కుతోచని స్థితిలో ఉంది. సోమవారం ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రవి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.రవి పిల్లల చదువుకు భవిష్యత్తులో సహాయం అందిస్తానని,చదువు పూర్తయ్యాక ఉద్యోగ విషయంలో కూడా అవకాశం కల్పిస్తామని సునీల్ తెలిపారు.ప్రభుత్వం దళిత బంధు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంట సునీల్ సేన సభ్యులు పాల్గొన్నారు.



## చేతిరాత నిపుణులు పల్లె మణిబాబు కి సన్మానం

**సూర్యాపేట - విశాలభారతి :** దశాబ్ద తెలంగాణ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి సూర్యాపేటలో జరిగిన జిల్లా స్థాయి కవి సమ్మేళనం ,సన్మానం కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి శాసనసభ్యులు గాదరి కిషోర్, కలెక్టర్ వెంకట్రావు లతో సన్మానం స్వీకరించిన సృజనాత్మకతని చూపెట్టే చేతిరాత నిపుణులు పల్లె మణి బాబు. ఈ సందర్భంగా ఆయనకు మతకాల చలపతిరావు హెల్త్ ఫై హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు





# అందరికీ సమప్రాధాన్యత, సమన్యాయం

- మెథడిస్ట్ చర్చి పునర్నిర్మాణానికి 70 లక్షల రూపాయలు నిధుల కేటాయింపు
- చర్చి స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభం

**పటాన్ చెరు-విశాలభారతి** అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత, సమన్యాయం చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో మెథడిస్ట్ చర్చి పునర్నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చర్చి స్లాబ్ నిర్మాణ పనులకు జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో 70 లక్షల రూపాయల నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటికే 170 కి పైగా దేవాలయాలు నిర్మించడంతోపాటు చర్చిలు, మసీదులు, ఆశీర్ఖానాలు, దర్గాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. భక్తులు సంఖ్యకు అనుగుణంగా చర్చి నిర్మాణం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళిన వెంటనే గొప్ప హృదయంతో స్పందించి 70 లక్షల రూపాయల నిధులు కేటాయించడం పట్ల చర్చి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, మెథడిస్ట్ చర్చి ప్రతినిధులు సామ్యూల్ వినయ్ కుమార్, శామ్యూల్, సుందర్, ప్రశాంత్, సీనియర్ నాయకులు కార్యకర్తలు, చర్చి సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామీణ జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

**పటాన్ చెరు-విశాలభారతి :** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలను ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలోనూ నూతన దేవాలయాల నిర్మాణాలతో పాటు పురాతన దేవాలయాలను సొంత నిధులతో జీర్ణోద్ధారణ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి, కొత్తపల్లి ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, బొంతపల్లి సర్పంచ్ నవీన శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మల్లికార్జున స్వామికి నీలం మధు పూజలు

- కొత్తపల్లిలో ఘనంగా జాతర మహోత్సవం

**పటాన్ చెరు-విశాలభారతి :** గుమ్మడిల మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికి, సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం పండుగలకు, ఉత్సవాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. అధికారహోదా కల్పించి కొత్తదనానికి నాంది పలికిందని దీనితో ప్రతీ గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం, జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాసరెడ్డి, ఆలయా చైర్మన్ జగన్మోహనరెడ్డి, మన్నే అశోక్, నరేందర్ రెడ్డి, మల్లేష్, వెంకటేష్, నవీన్, రాములు, రాజు, విష్ణు, సురేందర్, చంద్రశేఖర్, బాల రాజ్, యాదగిరి, ఆంజనేయులు, శ్రీను, నవీన్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్,కార్పొరేట్ స్కూల్లో బుక్స్ యూనిఫార్మ్స్ దందా అరికట్టాలి.

**హైదరాబాద్ - విశాలభారతి :** ప్రైవేట్,కార్పొరేట్ స్కూల్లో బుక్స్ యూనిఫార్మ్స్ దందా అరికట్టాలని హైదరాబాద్ జిల్లా డీఈఓ రోహిణి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ విద్యా సంవత్సరము ప్రారంభమవుతున్న తరుణంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు మా స్కూల్ లోనే బుక్స్,యూనిఫామ్స్,టై,బెల్టు ,సాక్సుల పేరుతో LKG కి 6000 నుంచి టెన్త్ క్లాస్ కి 10000 వరకు వసూలు చేస్తున్నారనీ తెలిపారు. ప్రతి ఏటా బుక్స్ యూనిఫామ్స్ పేరుతో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని, పేద మధ్యతరగతి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర ఇలా వసూలు చేయడం సరికాదనీ అన్నారు. వెంటనే స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుక్స్ యూనిఫార్మ్స్ అమ్ముతున్నారని అధికారులకు చెప్పిన పట్టించుకోవట్లేదని అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.



# మెగాస్టార్ ను మెహర్ రమేష్ అలా చూపించబోతున్నాడా?

వాల్తేరు వీరయ్య వంటి మాస్సివ్ కంబ్యాక్ తర్వాత చిరు భోళా శంకర్ తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలు, పాటల కాస్త మంచి హైప్ నే తీసుకొచ్చాయి. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుత చివర దశలో ఉంది. దానికి తోడు చిత్రబృందం బ్యాక్ టు బ్యాక్ అప్డేట్లు ప్రకటిస్తూ సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. తమిళంలో హిట్టయిన వేదాళం సినిమాకు రీమేక్ గా ఈ సినిమా తెరకెక్కుతుంది. అజిత్ హీరోగా నటించిన ఈ సినిమా ఎనిమిదేళ్ల క్రితం విడుదలై తమిళంలో కోట్లు కొల్లగొట్టింది. ఇక తెలుగు నేటివిటీకి తగ్గట్లు మెహర్ రమేష్ పలు మార్పులు చేర్పులు చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా కోసం మెహర్ రమేష్ బాగానే కసరత్తులు చేస్తున్నాడు. వింటేజ్ మెగాస్టార్ ను ప్రేక్షకులకు చూపించాలని తెగ తాపత్రయపడుతున్నాడట. ఈ క్రమంలోనే కొన్ని కామెడీ సీన్స్ వింటేజ్ చిరును గుర్తుచేస్తాయట. ముఖ్యంగా వెన్నెల కిషోర్, హైపర్ ఆది, సత్యతో మధ్య సాగే కామెడీ సీన్స్ సినిమాకే హైలెట్ గా నిలుస్తాయట. ఆగస్టు 11న విడుదల కాబోతున్న ఈ సినిమాలో చిరుకు జోడీగా తమన్నా నటిస్తుంది. కీర్తి సురేష్ కీలకపాత్ర పోషిస్తుంది. ఏకే ఎంటర్టైనమెంట్స్, క్రియేటీవ్ కమర్షియల్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

## మహేశ్ బాబు గుంటూరు కారం షెడ్యూల్‌లో మార్పు..

# కొత్త డేట్ ఇదే..!

మహేశ్ బాబు (Mahesh Babu) నటిస్తోన్న క్రేజీ చిత్రాల్లో ఒకటి గుంటూరు కారం. ఎస్ఎస్ఎంబీ 28 (SSMB 28)గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ (Trivikram Srinivas) దర్శకత్వం వహిస్తున్నాడు. రీసెంట్‌గా విడుదల చేసిన గుంటూరు కారం మాస్ స్ట్రైక్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. నెక్ట్స్ మేజర్ షెడ్యూల్‌ను జూన్ 12న మొదలుపెట్టనున్నట్టు ఇప్పటికే అప్‌డేట్ వచ్చింది. అయితే నేటి నుంచి ప్రారంభం కావాల్సిన గుంటూరు కారం తాజా షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయని, జూన్ 16 నుంచి ఈ షెడ్యూల్ మొదలుకానుందని తాజాగా మరో వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. హైదరాబాద్‌లో ఈ షెడ్యూల్ కొనసాగనుంది. మహేశ్ బాబు, ఇతర లీడ్ యాక్టర్లపై వచ్చే హై వోల్టేజీ యాక్షన్ సీక్వెన్స్ ను షురూ చేయబోతున్నారట. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్ రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ చిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. మహేశ్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన అతడు, ఖలేజా బాక్సాఫీస్ వద్ద మంచి హిట్స్ గా నిలిచాయి. ఈ ఇద్దరి కాంబోలో వస్తున్న మూడో సినిమా కావడంతో గుంటూరు కారంపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని 2024 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. మహేశ్ బాబు మరోవైపు త్వరలోనే ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో చేయబోతున్న ఎస్ఎస్ఎంబీ 29ను కూడా లాంఛ్ చేయబోతున్నట్టు సమాచారం.





## రవితేజ ఈగల్ టైటిల్

# అనౌన్స్‌మెంట్ అదిరింది..

మాస్ మహారాజా రవితేజ (Ravi Teja) నటిస్తోన్న తాజా ప్రాజెక్టుల్లో ఒకటి (RT 73). కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఈ మూవీ టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియోను లాంఛ్ చేశారు. రవితేజ తాజా చిత్రానికి ఈగల్ (Eagle) టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఒక్క పెయింటర్‌ను పట్టుకోవడానికి ఇంత మంది టీమా..? అనే సంభాషణలతో షురూ అయిన వీడియోలో ఇంతకీ పెయింటర్ ఎవరు..? ఏం నేరం చేశాడనేది సస్పెన్స్ లో పెట్టేశాడు డైరెక్టర్. ఒక మనిషి చుట్టూ ఇన్ని కథలేంటి.. ఒక వ్యక్తికి ఇన్ని అవతారాలేంటి.. అని అడుగుతోంది అనుపమ. మొత్తానికి ఈ సినిమాలో రవితేజ డిఫరెంట్ గెటప్స్ లో కనిపించబోతున్నట్టు వీడియోతో క్లారిటీ ఇచ్చేసిన డైరెక్టర్.. ఇంతకీ స్టోరీ ఏంటనేది మాత్రం సస్పెన్స్ లో పెట్టేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. టాలీవుడ్‌లో కొత్త దర్శకులను అవకాశం ఇచ్చే హీరోల్లో ముందు వరుసల ఉంటాడు రవితేజ. ఇప్పటికే డెబ్యూ డైరెక్టర్ వంశీతో పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైగర్ నాగేశ్వర్ రావు కూడా చేస్తున్నాడు రవితేజ. ఈ చిత్రం 2024 సంక్రాంతి కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది.

## 50 ఏళ్ల వయసులో నాలుగోసారి

# తండ్రైన ప్రభుదేవా..!



ఇండియన్ మైకేల్ జాక్సన్ గా పేరు తెచ్చుకున్న స్టార్ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడు ప్రభుదేవా (Prabhudheva) 50 ఏళ్ల వయసులో నాలుగోసారి తండ్రయ్యాడు. ఆయన రెండో భార్య హిమానీ సింగ్ (Himani Singh) పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ప్రభుదేవా సోమవారం వెల్లడించారు. ప్రస్తుతం తల్లీ బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. 'అవును! ఇది నిజం! నేను ఈ వయసులో (50) మళ్లీ తండ్రిని అయ్యాను. చాలా సంతోషంగా ఉంది. ఇప్పటికే నా పనిభారాన్ని చాలా వరకు తగ్గించుకున్నాను. ఇప్పుడు నేను నా కుటుంబంతో గడపాలని అనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. ప్రభుదేవా తోటి డ్యాన్సర్ అయిన రామలతను 1995లో ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు కుమారులు విశాల్, రిషి రాఘవేంద్ర దేవ, అదితి దేవ జన్మించారు. వీరిలో విశాల్ 2008లో మరణించాడు. అనంతరం 2010లో ప్రభుదేవా-రామలత విడాకులు తీసుకున్నారు. అనంతరం ప్రభుదేవా ముంబై ఫిజియోథెరపిస్ట్ అయిన హిమానీ సింగ్ తో ప్రేమలో పడ్డాడు. ఈ జంట 2020లో వివాహం చేసుకుంది. పెళ్లైన మూడేళ్ల తర్వాత హిమానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.

# మెట్లపై నుంచి పడి యువ నటి దుర్మరణం.. అవయవాలు దానం చేసిన కుటుంబసభ్యులు

న్యూఢిల్లీ: మెట్లపై నుంచి పడి ఓ యువ నటి దుర్మరణం పాలయ్యింది. అంతకుముందు మెట్లపై పడిపోయి తీవ్రంగా గాయపడిన ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ డెడ్ అయినట్లుగా తెలిపారు. మెదడు మాత్రమే డెడ్ అయిందని, గుండె సహా ఆమె మిగతా అవయవాలన్నీ పనిచేస్తున్నాయని వైద్యులు స్పష్టంచేశారు. ఉత్తర కొరియాకు చెందిన పార్క్ సూ ర్యాన్ (29) 2018లో సినీరంగ ప్రవేశం చేసింది. అక్కడి సినిమా రంగంలో ఆమె ఇప్పుడిప్పుడే తనదైన ముద్ర వేస్తున్నది. ఈ క్రమంలో గత శనివారం పని నిమిత్తం బయటికి వెళ్లిన పార్క్ ఇంటికి వస్తూ మెట్లపై నుంచి పడిపోయింది. తల మెట్టుకు బలంగా తాకడంతో తీవ్ర గాయమైంది. వెంటనే ఆస్పత్రికి తరలించగా వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా తేల్చారు. అక్కడి ఓ ట్రస్టు సలహా మేరకు ఆమె కుటుంబసభ్యులు పార్క్ అవయవాలను దానం చేశారు.

